

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

మంగళవారం | 17 | ఫిబ్రవరి | 2026 | పేజీలు : 17


# కాంగ్రెస్ జోరు



సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, ఫిబ్రవరి 16: ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సోమవారం నిర్వహించిన మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆ పార్టీనే అత్యధిక స్థానాలను గెలుచుకుంది. వర్ధన్నపేట, నర్సంపేట, మిగతా 2లో..

మెజార్టీ మున్సిపాలిటీ లు హస్తం ఖాతాలోకి

ఎంపి బలరాం నాయక్ బలంతో కాంగ్రెస్ పార్టీకి దక్కిన కేసముద్రం నూతన మున్సిపాలిటీ

జోరుగా విజయోత్సవ ర్యాలీలు

తొర్రూర్, జనగామ , డోర్నకల్ లో ఎన్నిక వాయిదా

## మున్సిపల్ చైర్ పర్సన్ ఎంపికలో మాకు అన్యాయం జరిగింది

పార్టీ మాజీ జిల్లా అధ్యక్షుడు నల్లెల్ల కుమారస్వామి కోడలి ఆవేదన

చిత్రపటం వద్ద తీవ్రంగా రోధించిన కుటుంబ సభ్యులు

సోషల్ మీడియాలో వైరల్



2 లో

## కాంగ్రెస్ లో వెన్నుపోటు రాజకీయాలను సహించేది లేదు



రాష్ట్ర మంత్రి సీతక్క

పార్టీ ప్రయోజనాలే ప్రాధాన్యమని స్పష్టం

8 లో

## వర్ధన్నపేట మున్సిపలిటిపై కాంగ్రెస్ జెండా

కార్యకర్తల సమిష్టి కృషి ప్రజల ఆశీర్వాదంతో విజయం

మున్సిపల్ కార్యాలయం నుంచి అంబేడ్కర్ సెంటర్ వరకు ర్యాలీ

మున్సిపలిటి పాలకవర్గాన్ని సన్మానించిన ఎమ్మెల్యే నాగరాజు



6 లో

## ఉత్కంఠతకు తెర

మానుకోట మున్సిపాలిటీ పై ఎగిరిన కాంగ్రెస్ జెండా

మున్సిపల్ నూతన చైర్ పర్సన్ గా గుగులోతు జ్యోతి రమేష్

వైస్ చైర్మన్ గా సూర్నపు సోమయ్య

ప్రమాణ స్వీకారం చేసిన కౌన్సిలర్‌లు

పోలీసుల భారీ బందోబస్తు

4 లో



## కేసముద్రం నూతన మునిసిపాలిటీని కైవసం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ

ఎంపీ బలరాం నాయక్ బలంతో కాంగ్రెస్ పార్టీకి దక్కిన చైర్మన్ పీఠం



3 లో

## వాయిదా పడిన... జనగామ మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ ఎన్నిక

నేడు నిర్వహణ 2లో..


ప్రిసైడింగ్ అధికారి, ఆర్డీవో గోపిరామ్

## మున్సిపల్ చైర్మన్ ఎంపికలో హైడ్రామా

చైర్మన్ ఎంపిక వాయిదా వేసిన ఎన్నికల అధికారి



8లో..




# మున్సిపల్ చైర్ పర్సన్ ఎంపికలో మాకు అన్యాయం జరిగింది

### పార్టీ మాజీ జిల్లా అధ్యక్షుడు నల్లెల్ల కుమారస్వామి కోడలి ఆవేదన

### చిత్రపటం వద్ద తీవ్రంగా రోధించిన కుటుంబ సభ్యులు

### సోషల్ మీడియాలో వైరల్



ములుగు, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్ సూర్య : నూతనంగా ఏర్పాటైన ములుగు మున్సిపలిటీ ఎన్నికల్లో 8వ వార్డు కౌన్సిలర్ గా ఎన్నికైన నల్లెల్ల స్వాతి భరత్ తనకు చైర్ పర్సన్ పదవి దక్కకపోవడంతో తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. సోమవారం కలెక్టరేట్ లో ఎంపిక పూర్తయిన అనంతరం ఇంటికి వెళ్లిన ఆమె తన మామయ్య, కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షుడు, దివంగత నేత నల్లెల్ల కుమారస్వామి చిత్రపటం వద్ద తీవ్రంగా రోధించారు. తమకు అన్యాయం జరిగిందని, చైర్ పర్సన్ పదవిని ఇస్తామని చెప్పి తీరా మరొకరికి ఇచ్చారంటూ రోధించారు. ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చి ఇప్పుడు అన్యాయం చేశారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అయితే ఈ విషయంపై మంత్రి సీతక్క కలెక్టరేట్ ఆవరణలోనే స్పందించారు. నల్లెల్ల కుమారస్వామి లేనిలోటు పూడ్చలేనిదని, ఆయన పార్టీకి చేసిన సేవలు మరువలేనివన్నారు. అయితే కౌన్సిలర్ నల్లెల్ల స్వాతి భరత్ కు భవిష్యత్ ఉందని స్పష్టం చేశారు. ఎవరూ నిరాశకు గురికావొద్దన్నారు. పార్టీ కోసం కష్టపడితే పదవులు అవే వస్తాయని తేల్చి చెప్పారు.

## వాయిదా పడిన... జనగామ

## మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ ఎన్నిక

## నేడు నిర్వహణ

## ప్రిసైడింగ్ అధికారి, ఆర్డీవో గోపిరామ్

జనగామ జిల్లా సూర్యప్రతినిధి, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్ సూర్య: జనగామ మున్సిపాలిటీకి చైర్ పర్సన్, వైస్ చైర్మన్ కు సంబంధించిన ఎన్నిక మంగళవారంకు వాయిదా పడింది. వాయిదా పడిన చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ ఎన్నికను స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నేడు మధ్యాహ్నం 12:30గంటలకు నిర్వహించడం జరుగుతుందని,ఇట్టి కార్యక్రమానికి వార్డు సభ్యులందరితో పాటు , నమోదు చేసుకున్న ఎక్స్ ఆఫీషియో సభ్యులు కూడా తప్పకుండా హాజరు కావాలని ప్రిసైడింగ్ అధికారి, ఆర్డీవో గోపీరామ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## మొక్కలు నాటి గ్రామాన్ని పచ్చదనంగా తీర్చి దిద్దుతాం



మహాదేవపూర్ ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్ సూర్య: ఇంటింటా మొక్కలు నాటి గ్రామాన్ని పచ్చదనంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకున్నామని కుదురుపల్లి సర్పంచ్ చల్ల సమ్మిరెడ్డి అన్నారు. 2026 27 సంవత్సరంకు గాను వనమహోత్సవంలో భాగంగా గ్రామప ంచాయతీ పరిధిలోని నర్సరీల లో చెట్లు పెంపకం కోసం విత్తనాలు మొలకలను పెంచడానికి కావలసిన బ్యాగులు మొక్కల ఎదుగుదల కోసం వాడే మట్టి ఎరువులు కలిపి బ్యాగులాల్లో నింపే పనిని సర్పంచ్ సమ్మిరెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ అమురోజు యశోద రవి, కార్యకర్తలు నీర్ల జీవన్, గోమాస కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ జోరు...

మొదటి పేజీ తరువాయి..

పరకాల, స్టేషన్ ఘన్ పూర్ , భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్ , కేస ముద్రం , మరిపెడ మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగర వేసింది.

తొర్రూర్, జనగామ, డొర్నకల్ లో ....

తొర్రూర్, జనగామ, డొర్నకల్ లో నేడు మంగళవారం నాటికి వాయిదా పడింది. మంగళవారం ఆయా మున్సిపాలిటీలో ఎన్నికలు నిర్వహిస్తున్నారు. జనగామ పురపాలికలో రాజకీయాలు ఉత్కంఠ రేకెత్తిస్తున్నాయి. జనగామలో 30 వార్డులకు గానూ మిత్రపక్ష మైన సీపీఎం గెల్చుకున్న ఒక వార్డులో కలిపి కాంగ్రెస్ కూటమికి 13 వార్డులు దక్కగా బీఆర్ ఎస్ కూడా అంతే సమానంగా 13 వార్డులు గెలుకుంది. భూవన గిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, సిట్టింగ్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎక్స్ అఫీషియో సభ్య లుగా ఓటు నమోదు చేసుకోవడంతో ఇరు పార్టీలు మళ్లీ చెరో 14 ఓట్ల తో సమానంగా ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ నుండి చైర్మన్ అభ్యర్థి కడకంచి బాలమణి పేరును 15వ వార్డు కౌన్సిలర్ పాండు సూచించగా బీఆర్ ఎస్ పార్టీ నుండి చైర్మన్ గా గోపగాని సుగుణాకర్ ను తొమ్మిదో వార్డు కౌన్సిలర్ గుడిగంటి వెన్నల ప్రతిపాదించారు. ఇరు పార్టీల నుండి కౌన్సిలర్లు వారి వారి చైర్మర్ ను ప్రతిపాదించగా బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య వాగ్వివాదం చోటు చేసుకోవడం ఎన్నిక మంగళవారంకు వాయిదా పడింది. అదేవిధంగా తొర్రూర్, డొర్నకల్ కూడా మంగళవారం నేటికి వాయిదా పడింది.

**ఎంపి బలరాం నాయక్ బలంతో కాంగ్రెస్ పార్టీకి దక్కిన పీఠం...**

ఎంపి బలరాం నాయక్ బలంతో కేసముద్రం నూతన మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. కేసముద్రం మున్సిపాలిటీలో 16 వార్డులు ఉండగా కాంగ్రెస్ పార్టీ 8 స్థానాల్లో, బీఆర్ ఎస్ 8 స్థానాలలో విజయం సాధించింది. చైర్ పర్సన్ పదవి ఎస్టీ మహిళ కు రిజర్వు కావడంతో



బీఆర్ ఎస్ పార్టీ నుండి 1వ వార్డులో కౌన్సిలర్ గా గెలుపొందిన జాటోత్ సూజా తను అదే పార్టీకి చెందిన 7వ వార్డు కౌన్సిలర్ రావుల వినయ్ రెడ్డి ప్రతిపాదించగా 6వ వార్డు కౌన్సిలర్ పాయిరాల శరత్ యాదవ్ బలపరిచారు. అధికార కాంగ్రెస్ పార్టీ నుంచి 2వ వార్డు కౌన్సిలర్ గా గెలుపొందిన బానోత్ సునిత్ ను 12 వార్డు కౌన్సిలర్ తరాల వీరేష్ ప్రతిపాదించగా, 8వ వార్డు కౌన్సిలర్ కనుకుల సుభద్ర బలపరిచారు. ఈ నేపథ్యంలో చైర్ పర్సన్ ఎన్నిక కోసం తొమ్మిది వార్డు కౌన్సిలర్లు ఓటు వేయాల్సి ఉండగా కాంగ్రెస్ పార్టీకి చెందిన 8 మంది వార్డు కౌన్సిలర్లతో పాటు కేసముద్రం మున్సిపాలిటీ లో ఎక్స్ అఫీషియో సభ్యుడుగా పేరు నమోదు చేసుకున్న ఎంపి బలరాం నాయక్ చైర్ పర్సన్ అభ్యర్థి బానోత్ సునీతకు ఓటు వేయడం తో చైర్ పర్సన్ పదవీ కాంగ్రెస్ పార్టీకి దక్కింది

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అర్జీలను స్వీకరించిన కలెక్టర్


హనుమకొండ, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజల నుండి అందిన అర్జీల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశపు హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా





కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ ఎన్. రవి వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు 89 అర్జీలను అందజేసినట్లు అధికారులు తెలిపారు . సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రజావాణి అర్జీలను సంబంధిత శాఖల అధికారులు, తహసిల్దార్లను తక్షణమే పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, డి ఆర్ డి ఓ మేన శ్రీను, సిపిఓ సత్యనారాయణరెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కోటగుళ్ల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం



గణపురం రూరల్ ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్ సూర్య: కోటగుళ్ల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేశామని ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు పంపించామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా ఆదివారం రాత్రి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కోటగుళ్లను సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆయనను సాదరంగా ఆహ్వానించారు. స్వామివారికి పూజలు నిర్వహించిన అనంతరం శివపార్వతుల కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు గంగాధర్ నాగరాజులు ఆయనకు ఆశీర్వచనాలు అందజేశారు. ఆలయ ప్రాంగణంలో జాగరణ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని కోటగుళ్ల 20 ఏళ్ల ప్రస్థానంపై ఆలయ ధర్మకర్త అట్లూరి వెంకటలక్ష్మి నరసింహారావు పావన రాజ్యలక్ష్మి

**ఇప్పటికే ప్రతిపాదనలు పంపించాం**

**రామప్ప సరసన కోటగుళ్ళకు స్థానం**

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**కోటగుళ్ల 20 ఏళ్ల ప్రస్థానంపై పుస్తకం ఆవిష్కరణ**



దంపతుల ఆధ్వర్యంలో తాళ్లపల్లి యాదగిరి గౌడ్ రచించిన పుస్తకాన్ని వేదికపై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే కోటగుళ్ల అభివృద్ధికి రెండు కోట్లు కేటాయించామని రాబోయే రోజుల్లో ఆలయ



అభివృద్ధికి మరో 50 కోట్లు మంజూరు చేసేలా ప్రతిపాదనలు పంపించామని అన్నారు. ఆలయ విశిష్టత నిర్వహణపై పుస్తకాన్ని ప్రచురించిన ఏవి ఎల్ ఎన్ రావు దంపతులను రచించిన సీనియర్ జర్నలిస్ట్ తాళ్లపల్లి యాదగిరి గౌడ్ లను ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పోషకులు నిర్వాహకులు, డాక్టర్ కోడూరు నవీన్ కుమార్, గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, కోటగుళ్ల పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ గౌడ్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి చోటెమియా, మాజీ సర్పంచ్ దూడపాక శంకర్, బోనాల రాజమౌళి,ఉపసర్పంచ్ ఓరుగంటి కృష్ణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.







## కేసముద్రం నూతన మున్సిపాలిటీని కైవసం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ



కేసముద్రం, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లాలో నూతనంగా ఏర్పడిన కేసముద్రం మున్సిపాలిటీ ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ బలంతో చైర్మన్ పీఠం కాంగ్రెస్ పార్టీకి దక్కింది. సోమవారం కేసముద్రం నూతన మున్సిపాలిటీ తొలి చైర్ పర్సన్ గా బానోత్ సునీత వెంకన్న, వైస్ చైర్ పర్సన్ గా డాక్టర్ అల్లం రమ నాగేశ్వర్ రావు పదవీ బాధ్యతలు స్వీకరించారు. మున్సిపాలిటీ కమిషనర్ టి.శ్రీనివాసరావు ఉదయం 11.00 గంటలకు పాలకమండలి సభ్యులచేత ప్రమాణ స్వీకారం చేయించారు. మధ్యాహ్నం 12:30 గంటలకు తొలి చైర్ పర్సన్ గా బానోత్ సునీత,వైస్ చైర్ పర్సన్ గా డాక్టర్ అల్లం రమ ను ఎన్నుకున్నారు.కేసముద్రం మున్సిపాలిటీలో 16 వార్డులు ఉండగా కాంగ్రెస్ పార్టీ 8 వార్డులలో, బీఆర్ఎస్ 8 వార్డులలో చెరి సమానంగా విజయం సాధించాయి. కేసముద్రం మున్సిపల్ చైర్ పర్సన్ పదవీ ఎస్టి మహిళకు రిజర్వు అయింది. బీఆర్ఎస్ పార్టీ నుండి 1వ వార్డులో కౌన్సిలర్ గా గెలుపొందిన జాటోత్ సుజాతను అదే పార్టీకి చెందిన 7వ వార్డు కౌన్సిలర్ రావుల వినయ్ రెడ్డి ప్రతిపాదించగా,6వ వార్డు కౌన్సిలర్

**ఎంపీ బలరాం నాయక్ బలంతో కాంగ్రెస్ పార్టీకి దక్కిన చైర్మన్ పీఠం**

**కేసముద్రం మున్సిపాలిటీ తొలి చైర్ పర్సన్ గా బానోత్ సునీత వెంకన్న,**

**వైస్ చైర్ పర్సన్ గా డాక్టర్ అల్లం రమ నాగేశ్వర్ రావు**

**పదవీ ప్రమాణ స్వీకారం చేసిన పాలకమండలి**

**కొలువుదీరిన కొత్త పాలకమండలి**

**అంబరాన్నంటిన కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సంబరాలు**

పాయిరాల శరత్ యాదవ్ బలపరిచారు.అధికార కాంగ్రెస్ పార్టీ నుంచి 2వ వార్డు కౌన్సిలర్ గా గెలుపొందిన బానోత్ సునీతను 12వ వార్డు కౌన్సిలర్ తరాల వీరేష్ ప్రతిపాదించగా,8వ వార్డు కౌన్సిలర్ కనుకుల సుభద్ర బలపరిచారు. ఈ నేపథ్యంలో చైర్ పర్సన్ ఎన్నిక కోసం తొమ్మిది వార్డు కౌన్సిలర్ల ఓట్లు వేయాల్సి ఉండగా కాంగ్రెస్ పార్టీకి చెందిన 8 మంది వార్డు కౌన్సిలర్లతో పాటు కేసముద్రం మున్సిపాలిటీలో ఎక్స్ అఫీషియో సభ్యుడుగా పేరు నమోదు చేసుకున్న ఎంపీ పోరిక బలరాం నాయక్ చైర్ పర్సన్ అభ్యర్థి బానోత్ సునీతకు ఓటు వేయడంతో చైర్ పర్సన్ పదవీ కాంగ్రెస్ పార్టీకి దక్కి కాంగ్రెస్ పార్టీ నుండి బానోత్ సునీత వెంకన్న తొలి చైర్ పర్సన్ గా ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. వైస్ చైర్మన్ గా బీఆర్ఎస్ పార్టీ నుంచి 7వ వార్డు కౌన్సిలర్ గా గెలుపొందిన రావుల వినయ్ రెడ్డిని అదే పార్టీకి చెందిన 14వ వార్డు కౌన్సిలర్ భానోత్ అరుణకుమారి ప్రతిపాదించగా 6వ వార్డు కౌన్సిలర్ పాయిరాల శరత్ యాదవ్ బలపరిచారు. కాంగ్రెస్ పార్టీ నుంచి వైస్ చైర్ పర్సన్ గా డాక్టర్ అల్లం రమ నాగేశ్వర్ రావు ను అదే పార్టీకి చెందిన 3వ, వార్డు కౌన్సిలర్ ధరావత్ కిషోర్ ప్రతిపాదించగా,12వ వార్డు కౌన్సిలర్ తరాల వీరేష్ బలపరచగా అధికార కాంగ్రెస్ పార్టీ అప్పటికే మ్యాజిక్ ఫిగర్ చేరుకోవడంతో డాక్టర్ అల్లం రమ నాగేశ్వర్ రావు నూతన మున్సిపాలిటీ కి వైస్ చైర్ పర్సన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నా రు. కేసముద్రం నూతన మున్సిపాలిటీ చైర్ పర్సన్ తో పాటు వైస్ చైర్ పర్సన్ పదవీ సైతం కాంగ్రెస్



పార్టీ కైవసం చేసుకోవడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ ఘనంగా సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా కేసముద్రం నూతన మునిసిపాలిటీ తొలి చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్న,తొలి వైస్ చైర్ పర్సన్ డాక్టర్ అల్లం రమ నాగేశ్వర్ రావు మాట్లాడుతూ... నూతనంగా ఏర్పడిన మున్సిపాలిటీలో మొట్టమొదటి చైర్ పర్సన్ గా,వైస్ చైర్ పర్సన్ గా తమను ఎన్నుకున్నందుకు కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలందరికీ అండగా ఉంటామని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారథ్యంలో ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ ,ఎంపీ పోరిక బలరాం నాయక్, కేసముద్రం మునిసిపాలి టీ, మండల అభివృద్ధి ప్రదాత సీఎం సలహా దారులు వేంనరేందర్ రెడ్డి సహకారం, ఆశీస్సులతో కేసముద్రం మున్సిపాలిటీ ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని,నూతనంగా ఏర్పడిన మున్సిపాలిటీని తెలంగాణ రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దుతామని,నిత్యం ప్రజల వెంట ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా,ప్రజల సేవకులుగా ప్రజా పాలనతో సేవ చేస్తామని అన్నారు. తమను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నందుకు మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలందరికీ, వార్డ్ కౌన్సిలర్లకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# ఉత్కంఠతకు తెర





**మానుకోట మున్సిపాలిటీ పై ఎగిరిన కాంగ్రెస్ జెండా**

**మున్సిపల్ నూతన చైర్ పర్సన్ గా గుగులోతు జ్యోతి రమేష్**

**వైస్ చైర్మన్ గా సూర్నపు సోమయ్య**

**ప్రమాణ స్వీకారం చేసిన కౌన్సిలర్**

**పోలీసుల భారీ బందోబస్తు**

మహబూబాబాద్ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 16మేజర్ న్యూస్):మున్సిపల్ పుర పోరులో నెలకొన్న ఉత్కంఠతకు సోమవారం తెరపడింది.మనుకోట మున్సిపాలిటీలో 36వార్డులకు ఈ నెల 11న మున్సిపల్ ఎన్నికలు జరగగా,13న కౌంటింగ్ జరిగింది.అయితే కాంగ్రెస్ పార్టీ కి 13,బిఆర్ ఎస్ పార్టీ 11, బిజెపి 1, సిపిఎం 3, సిపిఐ 3,ఇండిపెండెంట్లు 5 స్థానాల్లో గెలుపొందారు. గెలుపొందిన 36 వార్డు కౌన్సిలర్లకు ఆర్డిఓ కృష్ణవేణి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం చైర్మన్ వైస్ చైర్మన్ లను ఓటింగ్ ద్వారా ఎన్నుకున్నారు. కాంగ్రెస్ పార్టీ చైర్మన్ అభ్యర్థిగా గుగులోతు జ్యోతి రమేష్ కు ఎక్స్ అఫిషియో సభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ తో సహ 21ఓట్లుతో చైర్ పర్సన్ పీఠంలో కాంగ్రెస్ కైవసం చేసుకుంది. వైస్ చైర్మన్ గా కాంగ్రెస్ బలపరిచిన సిపిఎం అభ్యర్థిగా సూర్నపు సోమయ్య కు ఎక్స్ అఫిషియో సభ్యులు 1ఓటుతో 21ఓట్లు రావడంతో వైస్ చైర్మన్ కూడా కాంగ్రెస్, సిపిఎం కైవసం చేసుకుంది.ఇదిఇలా ఉంటే మున్సిపల్ చైర్మన్ పీఠం కోసం బిఆర్ ఎస్ మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ కూతురు నామినేషన్ దాఖలు చేయగా ఆమె కు ఎక్స్ అఫిషియో సభ్యులు తక్కెళ్ళపల్లి రవీంద్రరావు ఓటు వేయడంతో పాటు మిగిలిన బిఆర్ ఎస్, బిజేపి, సిపిఐ కౌన్సిలర్ సభ్యులు ఓటుతో 17ఓట్లు మాత్రమే వచ్చాయి.దీతో చైర్మన్, వైస్ చైర్మన్ స్థానాలను కోల్పోయారు. ఏది ఏమైనాప్పటికీ మానుకోట మున్సిపాలిటీపై ఎగిరిన కాంగ్రెస్ జెండాను ఎగురవేశారు.పోలీసుల అందులో మున్సిపాలిటీ.. మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్ ప్రమాణస్వీకారం సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు మున్సిపల్ కార్యాలయం సిద్ధం భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజేశ్వరరావు,డిఇ ఉపేందర్,డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






































# న్యాయవాది ఖాదీర్ హత్యపై న్యాయవాద సంఘాల నిరసన

## ఫెడరేషన్ పిలుపుతో విధుల బహిష్కరణ రక్షణ చట్టం అమలుకై డిమాండ్



వరంగల్ లీగల్: 16 ఫిబ్రవరి: మేజర్ న్యూస్ (సూర్య) హైదరాబాదు అత్తాపూర్ లో న్యాయవాది మహమ్మద్ ఖాదిర్ హత్య ను వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయవాదులు సోమవారం తీవ్రంగా ఖండిస్తూ ప్రధాన జిల్లా కోర్టు గేటు ముందు బైఠాయించి తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర న్యాయవాద ఫెడరేషన్ పిలుపు మేరకు కోర్టు విధులు బహిష్కరించి ప్లకార్డులు పట్టుకొని న్యాయవాదుల రక్షణ చట్టం తేవాలని డిమాండ్ చేశారు. న్యాయవాదుల కోర్టు విధుల బహిష్కరణతో సోమవారం వరంగల్, హనుమకొండ జిల్లాల కోర్టు కార్యకలాపాలు స్తంభించాయి.వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయవాద సంఘాల అధ్యక్షులు వలుస సుధీర్ పులి సత్యనారాయణ ల ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో వరంగల్ బార్ అధ్యక్షులు వలుస సుధీర్ మాట్లాడుతూ న్యాయవాదులపై జరుగుతున్న దాడులు, హత్యలు అత్యంత ఆందోళనకరమని, న్యాయవాదులు న్యాయవ్యవస్థలో ముఖ్యమైన స్తంభమని, వారు భయభ్రాంతులకు లోనై పనిచేయాల్సిన పరిస్థితి రావడం ప్రజాస్వామ్యానికి శుభపరిణామం కాదన్నారు.ఇటీవలచేవెళ్లలో మహిళా న్యాయవాది స్వప్న హత్య సంఘటన



మరువక ముందే అత్తాపూర్లో మరో న్యాయవాది మహమ్మద్ ఖాదీర్ హత్య వంటి ఘటనలు న్యాయవాదుల భద్రతపై తీవ్రమైన సందేహాలు కలిగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయవాది పై దాడి అంటే ఒక వ్యక్తిపై దాడి కాదని, అది న్యాయవ్యవస్థపై దాడిగా అభివర్ణించారు.అనంతరం హనుమకొండ బార్ అధ్యక్షులు పులి సత్యనారాయణ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా న్యాయవాదులపై జరుగుతున్న దాడులను అరికట్టాలంటే న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే పార్లమెంట్లో ప్రవేశపెట్టి చట్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. న్యాయవాదుల భద్రతకు కఠినమైన చట్టపరమైన రక్షణలు, వేగవంతమైన దర్యాప్తు, ప్రత్యేక న్యాయస్థానాలు అవసరమనిసూచించారు న్యాయవాదుల ఐక్యతే ఈ పోరాటానికి బలమని,అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలుపరిచే విధంగా ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.



ప్రజాస్వామ్య వ్యవస్థ బలంగా నిలవాలంటే న్యాయవాదులకు భద్రత కల్పించడం అత్యవసరమని .రక్షణ చట్టాన్ని కోరుతూ ఉద్యమ రూపం తీసుకోవడానికి ఉమ్మడి కార్యాచరణ ప్రకటిస్తామ న్నారు.అనంతరం పలువురు సీనియర్ న్యాయవాదులు మాట్లాడారు. ఈ క్రమంలో న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే అమలు పరచాలని,న్యాయవాదుల రక్షణే న్యాయవ్యవస్థ రక్షణ అంటూ పలువురు న్యాయవాదులు నినాదాలు చేశారు. న్యాయవాదుల భద్రత కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని, దాడులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ క్రమంలో వరంగల్ హనుమకొండ జిల్లాల న్యాయవాద సంఘాల అధ్యక్షుల ఆధ్వర్యంలో ప్రతినిధులు ఆయా జిల్లాల కలెక్టర్ల కార్యాలయాలకు వెళ్ళగా కలెక్టర్లు అందుబాటులో లేకపోవడంతో వరంగల్ రెవెన్యూ అధికారి విజయలక్ష్మి కి, హనుమకొండ జాయింట్ కలెక్టర్ లకు వినతి పత్రాలనుసమర్పించారు. ఈ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ న్యాయవాద సంఘాల ఉపాధ్యక్షులు మైదం జయపాల్, చిర్ర రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శులు డి. రమాకాంత్, కొత్త రవి, సంయుక్త కార్యదర్శులు ముసిపట్ల శ్రీధర్, ఎం కె అంబేద్కర్ , గ్రంథాలయ కార్యదర్శులు గుండా కిషోర్, కాటబోయిన వెంకటేష్, క్రీడా సాంస్కృతిక కార్యదర్శులు నలిగంటి శివ ప్రసాద్, సి మల్లేష్, కోశాధికారి చింత సాంబశివరావు, కార్యవర్గ సభ్యులు కొనాల ఆశీర్వాదం,మడిపెల్లి మహేందర్ ,మర్రి రాజు, జటోతు రవి, పలువురు సీనియర్ ,జూనియర్, మహిళ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.





# మున్సిపాలిటీలో చైర్మన్, వైస్ చైర్మన్ సభ్యుల ప్రమాణ స్వీకారం

## మున్సిపల్ చైర్మన్ గా బుర్ర కొమురయ్య వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్

భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్: భూపాలపల్లి మున్సిపాలిటీలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికైన కౌన్సిలర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం సోమవారం నిర్వహించారు. అనంతరం చైర్మన్, వైస్





చైర్మన్ ఎన్నికల ప్రక్రియను పకడ్బందీగా చేపట్టి విజయవంతంగా పూర్తి చేశారు.జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ, పరిశీలకులు ఫణీంద్ర రెడ్డి ఐడిఓసి కార్యాలయం నుంచి వెబ్ కాస్టింగ్ ద్వారా ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించగా ఎగ్జాఫీషియో మెంబర్గ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు.ఆర్డీఓ హరికృష్ణ ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్,కౌన్సిలర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఎన్నికల ప్రక్రియ ఎలాంటి అంతరాయాలు లేకుండా



పూర్తవడంతో అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయడంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసినట్లు జిల్లా ఎన్నికల అధికారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ జోనా,ఈడియం శ్రీకాంత్,అధికారులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభ వంగా జరిగిన శ్రీ ఉమామహేశ్వర స్వామి కళ్యాణ ఉత్సవం

### పంచామృతలతో అభిషేకాలు
### కిటకిటలాడిన దేవాలయాలు
### మహిళల కటిక ఉపవాస దీక్షలు
### భక్తజనులకు కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు

వెంకటాపురం నూగూరు, పిబ్రవరి16, సూర్య మేజర్ న్యూస్: అత్యంత విశిష్టమైన పరమ పవిత్రమైన మహాశివరాత్రి పర్వదినమైన ఆదివారం మండల కేంద్రంలోని ప్రముఖ శైవ క్షేత్రాలు వెంకటాపురం శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో వార్షిక దివ్య కళ్యాణ మహోత్సవములు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది భక్తులు ఆలయాలకు





తెల్లవారుజాము నుండే వచ్చే భక్తజనులతో కిట కిటలాడుతుంది దర్శనం కోసం వచ్చిన భక్తులకు ఎలాంటి ఆసౌకార్యాలు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తవత్సలుడైన మహా పరమశివుని దర్శించుకోవడానికి చుట్టు పక్కల గ్రామాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలోతండోప తండాలుగా తరలివస్తున్నారు.ముఖ్యంగా మహిళలు కటిక ఉపవాస దీక్షను ఆచరించి బోలా శంకరుని దర్శనం కోసం వచ్చిన భక్తులకు ఆలయ ప్రధాన అర్చకులు ఏ వి రామశర్మ పంచామృలతో అభిషేకాలు గోత్రనామ అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ ప్రాంగణమంత ఓం నమః శివాయ, హర హర మహాదేవ శంభో శంకర, సాంబ సదాశివ నమశ్శివాయ అంటూ శివనామస్మరణలతో మార్మోగుతోంది. స్వామి వారి కళ్యాణం అనంతరం భక్తులు పెద్ద సంఖ్యలో తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది.







## కూరకుల ప్రవీణ్ ను సన్మానించిన యూత్ కాంగ్రెస్ నాయకుడు

### బండి రణదీర్ రావు

మల్హర్, ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన కూరకుల ప్రవీణ్ సీఎం కప్ లో భూపాలపల్లి జిల్లా లో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ 400 మెన్ ఓపెన్ కేటగిరి రన్నింగ్లో గోల్ మెడల్ సాధించి రాష్ట్రస్థాయికి ఎంపిక అవడం పట్ల యూత్ కాంగ్రెస్ నాయకులు బండి రణదీర్ రావు సోమవారం శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర స్థాయిలో సైతం మంచి ప్రదర్శన కనబరిచి మరిన్ని పథకాలు సాధించాలని ఆకాక్షించారు.

## జర్నలిస్ట్ రాజు గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన బాదం ప్రవీణ్



వెంకటాపూర్ (రామప్ప)పిబ్రవరి 16 మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రానికి చెందిన జర్నలిస్ట్ మునిగాల రాజు గౌడ్ తల్లి మల్లమ్మ ఇటీవల అనారోగ్యం తో మృతి చెందారు. విషయం తెలుసుకున్న రైస్ మిల్లర్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ సోమవారం వెంకటాపూర్ గ్రామానికి చేరుకొని మల్లమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జర్నలిస్ట్ రాజ గౌడును కలిసి పరామర్శించడంతోపాటు మల్లమ్మ మృతికి గల కారణాలను బాదం ప్రవీణ్ అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమం లో బాదం ప్రవీణ్ తో పాటు కాంగ్రెస్ నాయకులు తడుక సుమన్ గౌడ్, సురేష్ గౌడ్,తదితరులు ఉన్నారు.

# వర్ధన్నపేట మున్సిపలిటిపై కాంగ్రెస్ జెండా

### కార్యకర్తల సమిష్టి కృషి ప్రజల ఆశీర్వదంతో విజయం
### మున్సిపల్ కార్యాలయం నుంచి అంబేడ్కర్ సెంటర్ వరకు ర్యాలీ
### మున్సిపలిటి పాలకవర్గాన్ని సన్మానించిన ఎమ్మెల్యే నాగరాజు

వర్ధన్నపేట ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్ సూర్య : వర్ధన్నపేట మునిసిపల్ ఫిఠన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకున్న నేపథ్యంలో ఎమ్మెల్యే నాగరాజు ఆధ్వర్యంలో వ మునిసిపలిటి కార్యాలయం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు కార్యకర్తలతో కలిసి ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన వి వాళులు అర్పించారు. ఈ ర్యాలీలో మునిసిపలిటి పాలక వర్గంతో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పార్టీ జెండాలతో





కాంగ్రెస్ పార్టీ విజయం నినాదాలతో వర్ధన్నపేట పట్టణం మార్మోంగింది. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ఎమ్మెల్యే నాగరాజును భుజాన ఎత్తుకోని సంతోషం వ్యక్తం చేయడం తో పాటు ఎమ్మెల్యే నాగరాజు వారితో పాటు నృత్యం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల కృషి ప్రజల ఆశీర్వాదాలతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు



ఘన విజయం సాధించి వర్ధన్నపేట మునిసిపలిటిపై కాంగ్రెస్ జెండా ఎగరవేయడం జ దిగిందన్నారు. ప్రతి పక్ష పార్టీల ఆసత్యా ఆరోపణలు, కరపత్రాలు తీసి పంచి కాంగ్రెస్ పార్టీని ఓడించాలని కుట్రలు పన్నిన ప్రజలు వారి మాటలు నవ కుండ కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చారన్నారు. గెలిచిన పాలక వర్గం సైతం ప్రజల కష్టసుఖాల్లో పాల్గొంటు ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించి మంచి పేరు తీసుకురావాలని కోరారు. వర్ధన్నపేట మునిసిపలిటిలో గెలుపు కోసం వరంగల్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు, ఆయూట్లకు ప్రత్యేక కృతజ్ఞ లు తెలిపారు. వార్డుల వారిగా బాధ్యతలు వహించిన నాయకులు సైతం అహర్నిషలు కష్టపడి గెలుపుకు దోహదపడ్డారన్నారు.

# గణపేశ్వరునికి ఘనంగా మహా అన్నపూజ

## స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపీడీవో

గణపురం రూరల్, ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్ సూర్య: ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వ రాలయం కోటగుళ్ళ లో మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం లింగోద్భవ రుద్రాభిషేకం అనంతరం సోమవారం పరకాల లలిత నర్సింగ్ హోమ్ నిర్వాహకులు డాక్టర్ రాజేశ్వరప్రసాద్ లలితా దేవి, డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ సుమతి దంపతుల ఆధ్వర్యంలో మహ అన్న పూజ కార్యక్రమాన్ని పరిరక్షణ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ప్రతి



సంవత్సరం శివరాత్రి అనంతరం స్వామి వారికి మహ అన్న పూజ నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఉదయం గణపతి పూజ అనంతరం అర్చకులు గంగాధర్ నాగరాజు, వినయ్,లు మొదట రుద్రాభిషేకం అనంతరం మహ అన్న పూజ కార్యక్రమం నిర్వహించారు. మహా అన్నపూజ సందర్భంగా గణపురం ఎంపీడీవో లంకపెల్లి భాస్కర్, పంచాయతీ కార్యదర్శి



ఉమ్మల్ల విజేందర్ లు స్వామివారికి ప్రత్యేక పూజలు అనంతరం అర్చకులు నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలు అందజేశారు.



# జనగామ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక వాయిదా

## రణరంగంగా మారిన జనగామ

## కాంగ్రెస్ వర్సెస్ బిఆర్ఎస్



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్:జనగామ మున్సిపల్ ఎన్నిక మంగళవారానికి వాయిద పడింది. 30 మంది సభ్యులు ఉన్న ఈ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీకి 13, బిఆర్ఎస్ కు 13 మంది కౌన్సిలర్లు ఉన్నారు. నలుగురు ఇండిపెండెంట్ లుగా గెలిచారు. ఆ నలుగురు ఇండిపెండెంట్ లు ఈ ఎన్నికల్లో కీలకంగా మారారు. 5వ వార్డ్ కౌన్సిలర్ మిద్దెపాక భాస్కర్, 15వ వార్డు కౌన్సిలర్ మారబోయిన పాండులు కాంగ్రెస్ గూటికి చేరగా, 8వ వార్డ్ కౌన్సిలర్ సందుపట్ల మంజుల, 23వ వార్డు కౌన్సిలర్ భూష పర్వతాలు బిఆర్ఎస్ తో ఉండిపోయారు. భారీ బందోబస్తు నడుమ సోమవారం క్యాంపు నుండి నేరుగా జనగామ మున్సిపాలిటీకి చేరుకున్న కౌన్సిలర్లు మొదట ప్రమాణ స్వీకారం చేపట్టిన అనంతరం వీడియో ప్రజెంటేషన్ సమక్షంలో అక్కడికి హాజరైన సభ్యులం దరికీ సంతకాలు సేకరించారు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జనగామ ఆర్డీవో గోపీరామ్. అలాగే జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, భువన గిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిలు ఎక్స్ అఫీషియో సభ్యులుగా హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ నుండి చైర్మన్ అభ్యర్థిగా కడకంచి బాలమణి పేరును 15వ వార్డు కౌన్సిలర్ పాండు సూచించగా, బిఆర్ఎస్ పార్టీ నుండి చైర్మన్ గా గోపగాని సుగుణాకర్ ను తొమ్మిదో వార్డు కౌన్సిలర్ గుడిగంటి వెన్నెల ప్రతి పాయించారు. ఇరుపార్టీల నుండి కౌన్సిలర్లు వారి వారి చైర్మన్ అభ్యర్థులను బలపరచాల్సి ఉండగా చామల కిరణ్ కుమార్ ఎన్నికల అధికారితో మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కౌన్సిలర్లను ఇబ్బం దులకు గురి చేస్తున్నారని,దీనిపై పోలీస్ స్టేషన్లో కేసు నమోదయిందని, రేపటి వరకు చైర్మన్ ఎన్నికను వాయిదా వేయాలని కోరారు. దీంతో 15 మంది కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ఎన్నికల అధికారి పోడియం ఎదుట బైఠాయించి చైర్మన్ ఎన్నికను వాయిదా వేయాలని పట్టుబట్టారు. పూర్తి కోరమ్ ఉన్నందున ఎన్నికలు వాయిదా వేసే అవకాశం లేదని గోపి రామ్ పదేపదే చెబుతూ వచ్చారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే సభ్యులకు




స్వేచ్ఛ కావాలని, అందువల్ల రేపటి వరకు వాయిదా వేయాలని కాంగ్రెస్ సభ్యులు పట్టుబట్టడంతో ఆందోళన వాతావరణం నేపథ్యంలో రిటర్నింగ్ అధికారి ఈ ఎన్నికను మంగళవారానికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. కాగా, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సహా ఆ పార్టీకి చెందిన15 మంది కౌన్సిలర్ లు మున్సిపల్ కార్యాలయం ఎదుట బైఠాయించి కాంగ్రెస్ పార్టీ పోలీస్ బలగాలను ఉపయోగించి ఎన్నికలను వాయిదా వేయించిందని, డిసిపి రాజమహేంద్ర నాయక్, ఏసిపి పండరీ చేతన్ లు ప్రభుత్వానికి కొ మ్ముకాస్తున్నారని, తప్పుడు కేసులు నమోదు చేసి వాస్తవాలను వక్రీకరిస్తు న్నారని పల్లా ధ్వజమెత్తారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట బైఠాయించి ఆ పార్టీ కౌన్సిలర్లతో సహా ఆందోళన చేపట్టారు. దీనిపై చామల మా ట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్నికల్లో గెలిచిన కౌన్సిలర్లను బెది రింపులకు గురి చేస్తున్నారని,ఇలాంటి సమయంలో ఎన్నికలు నిర్వహించడం సబబు కాదని తాము కోరడంతో రిటర్నింగ్ అధికారి వాయిదా వేసినట్లు చెప్పారు. ఇదిలా ఉంటే 15వ వార్డు సభ్యుడు మారబోయిన పాండు,5వ వార్డు సభ్యుడు మిద్దపాక భాస్కర్ల ను ఎమ్మెల్యే పల్లా బెదిరింపులకు దిగుతున్నారదని, వారికి ప్రాణహాని ఉందని మీడియా ఎదుట వారు వాపోయారు. కౌన్సిలర్లు ఆ తర్వాత తిరిగి క్యాంపుకు వెళ్లిపోయారు. ఆధ్యాంతం ఆసక్తిగా మారిన ఈ ఎన్నిక ఎట్టకేలకు వాయిదా పడింది. మంగళవారం అయిన సజావుగా ఈ ఎన్నిక జరుగుతుందా? అనేది ఇప్పుడు ఆసక్తిగా మారింది.





# స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ కాంగ్రెస్ కైవసం

### చైర్మన్ గా తాటికొండ వినయ్ కుమార్,

### వైస్ చైర్మన్ గా నీల రాజమ్మ ఎన్నిక

### మున్సిపల్ కార్యాలయం నుండి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వరకు భారీ విజయోత్సవ ర్యాలీ

### చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లను గజ మాలతో సత్కరించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి




స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి16, మేజర్ న్యూస్ (సూర్య): నూతనంగా ఏర్పడిన స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ మొట్ట మొదటి చైర్మన్, వైస్ చైర్మన్ పదవులతో పాటు మున్సిపాలిటీని అభివృద్ధి చేసే బాధ్యత కూడా పెరిగిందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు.స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీకి మొదటిసారిగా జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను కైవసం చేసుకొని చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను దక్కించుకోవడంతో ఘనపూర్ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సంబరాలు అంబరాన్నాంటాయి. చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక అనంతరం మున్సిపల్ కార్యాలయం నుండి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో డప్పు చప్పుల్లు, డిజే పాటలు, బాణాసంచా పేలుళ్ళ మధ్య జై కాంగ్రెస్ నినాదాలతో ఘనపూర్ పట్టణ కేంద్రం మారుమోగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు, కార్యకర్తలు డ్యాన్స్ చేస్తుండగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి వారిని ఉత్సాహ పరిచారు. చైర్మన్ గా ఎన్నికైన 13వార్డు అభ్యర్థి తాటికొండ వినయ్ కుమార్, వైస్ చైర్మన్ గా ఎన్నికైన నీల రాజమ్మ ను కౌన్సిలర్లను ఎమ్మెల్యే కడియం శ్రీహరి గజ మాలతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంతో ఎమ్మెల్యే కడియం శ్రీహరిరితోనే అభివృద్ధి సాధ్యం అని నమ్మి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించిన స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ ప్రజలకు చేతులెత్తి నమస్కరిస్తున్నట్లు తెలిపారు. నూతనంగా ఏర్పడిన స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీకి మొదటిసారిగా జరిగిన ఎన్నికలలో అత్యధిక స్థానాలలో విజయం సాధించి చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను దక్కించుకోవడం చాలా సంతోషంగా ఉందని వెల్లడించారు. ఈ పదవులతో పాటు మున్సిపాలిటీ అభివృద్ధిపై మా బాధ్యత కూడా పెరిగిందని అన్నారు. ఎన్నికల సమయంలో చెప్పినట్లుగా ప్రతీ వార్డుకు 2కోట్ల అభివృద్ధి నిధులు తీసుకువచ్చే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. అలాగే వార్డుకు 50ఇందిరమ్మ ఇల్లు కూడా మంజూరు చేస్తానని తెలిపారు. నూతనంగా గెలిచిన కౌన్సిలర్లకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ వార్డుల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. కౌన్సిలర్లు వారి వారి వార్డులలో సమస్యలు గుర్తించాలని త్వరలో ఒక సమావేశం ఏర్పాటు చేసుకొని సమస్యల పరిష్కారానికి ప్రణాళికలు సిద్ధం చేసుకుందామని పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లకు అభినందనలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేసిన నియోజకవర్గ ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకుఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలోజిల్లా గ్రంధాలయం సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు,మార్కెట్ చైర్పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, చిల్పూర్ గుట్ట ఆలయ చైర్మెన్ పొట్లల్లి శ్రీధరరావు, మండలాధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి,కౌన్సిలర్లు, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ లో వెన్నుపోటు రాజకీయాలను సహించేది లేదు

## రాష్ట్ర మంత్రి సీతక్క

## పార్టీ ప్రయోజనాలే ప్రాధాన్యమని స్పష్టం

ములుగు, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్ సూర్య : కాంగ్రెస్ పార్టీలో వెంటే ఉంటూ వెన్నుపోటు రాజకీయాలు చేసిన వారిని సహించేంది లేదని, పార్టీ ప్రయోజనాలే తమకు ముఖ్యమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి సీతక్క స్పష్టం చేశారు. సోమవారం ములుగులోని డీఎల్ఆర్ ఫంక్షన్ హాల్ లో మున్సిపాలిటీ చైర్ పర్సన్ గా ఎంపికైన చింతనిప్పుల చంద్రకళ భిక్షపతి సన్మాన కార్యక్రమంలో చైర్ పర్సన్ తోపాటు కౌన్సిలర్లను అభినందించిన మంత్రి సీతక్క అనంతరం కార్యకర్తలతో మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడ్డ ప్రతీ కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ప్రయోజనాల దృష్ట్యా అన్ని అంశాలను పరిశీలించి చైర్ పర్సన్ గా చంద్రకళను ఎంపిక చేశామన్నారు. ప్రతీ ఒక్కరికీ పీఠం దక్కించుకోవాలనే కాంక్ష ఉంటుందని, ఒకరికి మాత్రమే



దక్కుతుందన్నారు. కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు నల్లెల్ల కుమారస్వామి లేనిలోటు తీర్చలేదని, ఆయన కోడలు 8వ వార్డు కౌన్సిలర్ నల్లెల్ల స్వాతి భరత్ కు మంచి భవిష్యత్ ఉందని తెలిపారు. చంద్రకళ భిక్షపతి నిబద్ధతతో పార్టీ కోసం కష్టపడి పనిచేశారని, ములుగు మున్సిపాలిటీ సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న నాయకుడిగా పేరుందన్నారు. అవకాశం రానివారు నిరుత్సాహపడాల్సిన అవసరం లేదని, భవిష్యత్తులో మంచి అవకాశాలు అందరికీ వస్తాయని భరోసా ఇచ్చారు. తనకు అందరూ సమానమని మంత్రి స్పష్టం చేశారు.



నాలుగు స్థానాలు ఓడటానికి వెన్నుపోటు రాజకీయాలే కారణం..

ములుగు మున్సిపాలిటీలో నాలుగు స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఓడిపోవడానికి వెన్నుపోటు రాజకీయాలే కారణమని ఆవేదన వ్యక్తం చేశారు. సొంత పార్టీలో ఉండి మోసం చేయడం క్షమించరాని నేరమని, అలాంటి చర్యలను సహించబోమని హెచ్చరించారు. ఎవరు వెన్నుపోటు రాజకీయాలు చేశారో తమకు తెలుసని, పద్ధతి మార్చుకోవాలని, భవిష్యత్ కోసం ఇది చివరి హెచ్చరిక అని అన్నారు. తమను ఓడించేందుకు రియల్ ఎస్టేట్ మాఫియా కోట్లు కుమ్మరించినప్పటికీ ప్రజలు కాంగ్రెస్కే పట్టం కట్టారని మంత్రి సీతక్క హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, మున్సిపల్ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.



# వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ గా పాలకుర్తి సారంగపాణి





వర్ధన్నపేట ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్ సూర్య : వర్ధన్నపేట మున్సిపలిటి చైర్మన్ గా పాలకుర్తి సారంగపాణి, వైస్ చైర్మన్గా నేతవత్ శీభారాణి సోమవారం ప్ర . మాణస్వీకారం చేశారు. మునిసిపల్ చైర్మన్ ఎన్నికలో తమ సమీప బీఆర్ఎస్ అభ్యర్థి గుజ్జ వీరన్నపై ఒక్క ఓటు అధిక్యతతో గెలిచి చైర్మన్ ఫిఠాన్ని అధి ష్ఠించారు. వైస్ చైర్మన్ ఎన్నికలో శ్రీభారాణి తమ సమీప బీఆర్ఎస్ అభ్యర్థి తిరుపతి సురేష్పా ఒక్క ఓటు అధిక్యతతో గెలుపొంది వైస్ చైర్మన్ గా ఎన్నిక య్యారు. మునిసిపలిటి చైర్మన్, వైస్ చైర్మన్ ఎంపిక ప్రక్రియను ప్రిసైడింగ్ అధికారి, వరంగల్ అర్డీవో సుమ, ఎన్నికల పరిశీలకులు శివకుమార్ నాయక డు ప్రత్యేక్షంగా పరిశీలించారు. ఎన్నికైన అనంతరం ఎమ్మెల్యే నాగరాజుతో చైర్మన్ సారంగపాణి, వైజైర్మన్ శీభారాణితో కలిసి ఫోటోలకు పోజులిచ్చారు.





## మున్సిపల్ చైర్మన్ ఎంపికలో హైడ్రామా

### చైర్మన్ ఎంపిక వాయిదా వేసిన ఎన్నికల అధికారి



తొర్రూర్ ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్ (సూర్య) : తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ ఎంపిక ఐ డ్రామా చోటు చేసుకుంది. ఉదయం 10 గంటల నుంచి ఉత్కంఠ భరితంగా, ఇరుపక్షాల మధ్య వాగ్వాదం చోటుచే సుకుంది. జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ రంగ ప్రవేశం చేసి ఇరువర్గాలను చెదరగొట్టారు. అదేవిధంగా ప్రతిపక్ష పార్టీ బిఆర్ఎస్ 9 మంది వార్డు కౌన్సిలర్లను గెలిపించుకొని ఉండగా, అధికార పార్టీ 7 వార్డు కౌన్సిలర్లకు పరిమితమై పోవడంతో, ఎక్స్ అఫీషియల్ ఓటు ఎమ్మెల్యే ఎంపీ, వేసే ఛాన్స్ ఉండడంతో, ఇరుపక్ష పార్టీల మధ్య మాటలు యుద్ధం కొనసాగడంతో, చైర్మన్ ఎంపికకు, సహకరించకపోవడంతో, మంగళవారం 12:30 గంటలకు



వాయిదా వేయడం జరిగిందని విశ్వసనీయ సమాచారం. ఈ మున్సిపల్ చైర్మన్ ఎంపిక తొర్రూరు పట్టణ కేంద్రంలో ఉత్కంఠ భరితంగా, సాయంత్రం సుమారు 3గంటల వరకు కొనసాగడం, హాస్యాస్పదంగా మారింది. చైర్మన్ ఎంపిక వాయిదా పడటంతో పలు అనుమానాలకు తావిస్తుంది. దీని వెనక అధికార పార్టీ, దొడ్డిదారిన మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకోవాలని ప్రయత్నం జరుగుతున్నట్టు ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా, చైర్మన్ ఎంపిక విషయంలో ఎవరి దారి వారిదే అన్న తీరుగా ఉండడం విశేషం.



# మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ కు ఘనంగా సన్మానం

మహాదేవపూర్ ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్ సూర్య: మంథని మున్సిపల్ ఎన్నికల్లో 11 వార్డ్ కౌన్సిలర్ గా ఘన విజయం సాధించిన వోడ్నాల శ్రీనివాస్ మున్సిపల్ చైర్మన్ గా సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు, ఈ సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు ఆధ్వర్యంలో మహాదేవపూర్ మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాసును క్యాంప్ కార్యాలయంలో కలిసి న కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఆయనను ఘనంగా పూలమాలలు తో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మంథని పట్టణంలో 11వ వార్డు ఇన్చార్జిగా పనిచేసిన మహాదేవపూర్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కటకం అశోక్ మాట్లాడుతూ ప్రజల ఆశీస్సులతో మున్సిపల్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన వోడ్నాల శ్రీనివాస్ మంథని పట్టణ అభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తారనే విశ్వాసం ఆయన వ్యక్తం చేశారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రజా పాలన అందిస్తూ పట్టణ అభివృద్ధి దిశగా పనిచేస్తాడని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు గుడాల శ్రీనివాస్, బుర్రి శివరాజ్, మోతే



సాంబయ్య, గోగుల మధుక,ర్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ రాజీనామ చేసిన మాజీ జడ్పీటీసీ



కన్నాయిగూడెం, ఫిబ్రవరి 16(మేజర్ న్యూస్ సూర్య ): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం మాజీ జడ్పీటీసీ నామా కరంచంద్ గాంధీ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు సోమవారం రోజున ప్రకటించారు. కన్నాయిగూడెం మాజీ జడ్పీటీసీ నామా కరంచంద్ గాంధీ కాంగ్రెస్ పార్టీకి రాజీనామ చేయడం ములుగు జిల్లాలో రాజకీయ చర్చలకు దారితీసింది. ముఖ్యంగా ఇదే సమయంలో దివంగత కాంగ్రెస్ నేత నల్లెల కుమారస్వామి కుటుంబానికి మున్సిపల్ చైర్మన్ పదవి ఇవ్వలేదన్న అంశంపై మంత్రి సీతక్క వ్యవహారశైలి మీద ఇప్పటికే అసంతృప్తి వ్యకమవుతున్న నేపథ్యంలో ఈ రాజీనామా యాదృచ్ఛికమా లేక నల్లెల కుమారస్వామి కుటుంబానికి జరిగిన అవమానానికి నిరసనగా తీసుకున్న నిర్ణయమా అన్నది ములుగు జిల్లా వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది. అయితే నామా కరంచంద్ గాంధీ మాత్రం సోమవారం రోజున తన వ్యక్తిగత కారణాలతోనే కాంగ్రెస్ పార్టీకి రాజీనామ చేస్తున్నట్టు ప్రకటించారు. ఇదిలా ఉంటే జడ్పీటీసీ అనుచరులు మాత్రం తెర పైకి వేరే వాదన వినిపిస్తున్నట్టు సమాచారం. కష్ట పడి పని చేసిన కాంగ్రెస్ కార్యకర్తలను పట్టించుకోకుండా, కార్యకర్తల అభిప్రాయం సేకరించకుండా బిఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకోవడమే అసలు రాజీనామా కు కారణమని బహిరంగంగా చర్చించుకోవడం జరుగుతుంది.మాజీ జడ్పీటీసీ మాత్రం వ్యక్తిగత కారణాలతో కాంగ్రెస్ పార్టీకి, క్రియాశీల సభ్యత్వానికి రాజీనామా ప్రకటించారు. గత 7సంవత్సరాలుగా ఆదరించిన మంత్రి సీతక్క మరియు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ మరియు జిల్లా, మండల ప్రజలకు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. అలాగే తాను ఏ పార్టీలోకి వెళ్లే ఉద్దేశం లేదని ప్రకటించారు. మొత్తానికి ఈ రాజకీయ రాజీనామా ములుగు జిల్లా రాజకీయ సమీకరణాలపై ఎలాంటి ప్రభావం చూపుతుందోనని ప్రజలు ఆసక్తి ఎదురు చూస్తున్నారు.

# నిరుపేదలను ఆడుకోవడమే జికె ఫౌండేషన్ లక్ష్యం



### జి కె ఫౌండేషన్ చైర్మెన్ గారే వెంకటేష్


రాయపర్తి ఫిబ్రవరి 16(మేజర్ న్యూస్ సూర్య): నిరుపేదలను ఆడుకోవమే జికె ఫౌండేషన్ లక్ష్యం అని ఫౌండేషన్ చైర్మెన్, తెలంగాణ మాదిగ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు గారే వెంకటేష్ మాదిగ అన్నారు.మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన ఐత కుమార్ తల్లి ఐత లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మరణించగా సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి జికె ఫౌండేషన్ ఆధ్వర్యంలో 5000 రూపాయలు ఆర్ధిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో జికె ఫౌండేషన్ డైరెక్టర్ గారే సందీప్,వార్డు మెంబర్ గారే యాకుబ్,గారే శ్రీనివాస్,ఐత సంపత్,భాస్కర్ పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం భోజనం పెట్టని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జాగటి రవితేజ



ఏటూరునాగారం. ఫిబ్రవరి 16.మేజర్ న్యూస్ సూర్య: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో సర్వే చేయడం జరిగింది.ఈ సర్వేలో అనేకమైన సమస్యలు వచ్చాయని అన్నారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జాగటి రవితేజ మాట్లాడుతూ గత కొంతకాలంగా ఏటూర్ నగరం మండల కేంద్రంలోన జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో మెనూ ప్రకారం భోజనం పెట్టక విద్యార్థులతో నీళ్ల చారుతో (రెగ్యులర్గా పప్పుతో) పెడుతున్నారన్నారు. అదేవిధంగా వికలాంగులు అని కూడా చూడకుండా కులం పేరుతో విద్యార్థులను ఇష్టానుసారంగా కొంతమంది ఉపాధ్యాయులు తిడుతున్నారన్నారు వారికి చదువుకోడానికి హక్కు లేదా వారిని కులం పేరుతో తిట్టాల్సిన అవసరం ఏముందని వారన్నారు. దాంతోపాటు పాఠశాలలో పూర్తిస్థాయిలో బాత్రూంలు, మరుగుదొడ్లు లేక విద్యార్థులు బయటికి పోయే పరిస్థితి కనపడుతుంది మండల విద్యాశాఖ కార్యాలయం కూడా పక్కనే ఉన్న గాని విద్యార్థులను విద్యాశాఖ అధికారులు కావచ్చు చిన్నచూపులు ఎందుకు చూస్తున్నారని అన్నారు అదేవిధంగా విద్యార్థులకు సరిపోను బెంచీలు లేక విద్యార్థులు కింద కూర్చొని పరిస్థితి ఉంది , జిల్లాలోనే అతిపెద్ద స్కూలు పి,ఎం శ్రీ కి సంబంధించిన పాఠశాల పేద మధ్యతరగతి కుటుంబాల నుంచి పిల్లలు చదువుతున్నారు గాని విద్యార్థులను ఎందుకు పట్టించుకోవడం లేదు ఉపాధ్యాయులు ఏం చేస్తున్నారు విద్యార్థుల భవిష్యత్తు గురించి చూడరా పాఠశాల డెవలప్మెంట్ గురించి పట్టించుకోరా అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మండల విద్యాశాఖ అధికారి వెంటనే వీటిని విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు. దాంతోపాటు వంటశాల గది పక్కన ఉండటం వలన వంట కార్మికులు కావచ్చు విద్యార్థులు కావచ్చు జారిపడితే కాలు చేయి ప్రమాదం ఉంది వీటిని అన్నిటిని పట్టించుకోకుండా అధికార యంత్రాంగం దున్నపోతు మీద వర్షం పడ్డట్టేసిస్తున్నారు తప్ప విద్యార్థుల సమస్యలు ఇప్పటివరకు పట్టించుకోవాలని పరిస్థితి కనపడుతుంది




దాంతోపాటు సమయపాలన లేకుండా వస్తున్నా ఉపాధ్యాయులను వారిని విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.మిడ్ డే మీల్స్ వర్కర్స్ కి జీతాలు ఇవ్వాలని మిడ్ డే మిల్స్ బిల్స్ విడుదల చేయాలని అన్నారు లేనిపక్షంలో విద్యార్థులు మొత్తం ఏకమై పోరాటాలు చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారుఈ కార్యక్రమంలో మండల నాయకులు ఓంగుడారపు సాయి మిథున్, గడ్డం శ్రావణ్, విల్సన్ , ప్రేమ్, తల్లడి సంతోష్ పాల్గొన్నారు.


# స్టేషన్ ఘనపూర్ మున్సిపల్ ఛైర్మెన్‌గా తాటికొండ వినయ్ కుమార్

### వైస్ ఛైర్పర్సన్ గా నీల రాజమ్మ

### ధ్రువపత్రాలు అందజేసిన ఆర్డీవో డిఎస్ వెంకన్న

స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి 16,మేజర్ న్యూస్ (సూర్య): స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ కార్యాలయంలో సోమవారం నూతన పాలకవర్గ సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని ప్రిసైడింగ్ అధికారి,ఆర్డీవో డిఎస్ వెంకన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసారు. స్టేషన్ ఘనపూర్ మున్సిపల్ ఎన్నికల్లో గెలు పొందిన నూతన పాలకవర్గ సభ్యులను ప్రిసైడింగ్ ఆఫీసర్ డిఎస్ వెంకన్న ప్రమాణ స్వీకారం చేయించారు.ముందుగా ఉదయం 11 గంటలకుమున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ తరుపున 2,3,7,9,10,11,





12,13,14,15,16,17,18 వార్డుల అభ్యర్థులు గుర్రం హరినాథ్, గుర్రం హైమ రమేష్, అన్నెపు సుమలతకుమార్,సాదరపల్లి సంపత్ రాజ్,తోకల అనూష, నీల రాజమ్మగట్టయ్య,గట్టు సంగీతరమేష్ , తాటికొండ వినయ్ కుమార్, పెసరు కృష్ణవేణిసారయ్య ,బొల్లు లక్ష్మి,అంగడి రజితకృష్ణ,పొన్నం స్వరూప, పొన్న రవిలను అలాగే బీఆర్ఎస్ పార్టీ తరుపున1,4,5,6,8 తాటికొండ మధు, బూర్ల రాజేశ్వర్, చల్లా రమ్య రఘురెడ్డు,బలగాని అనిల్, పొన్న రాజేష్ లను ఎన్నికల నియమ నిబంధనలకు అనుగుణంగా ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మధ్యాహ్నం 12.30 గంటలకు నిర్వహించిన మున్సిపల్ ఛైర్మెన్, వైస్ ఛైర్పర్సన్ ఎన్నిక నిర్వహించారు. ఇందులో స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ కి సంబంధించిచైర్మన్ గా తాటికొండ వినయ్ కుమార్ ను గుర్రం హరినాథ్ ప్రతిపాదించగా బొల్లు లక్ష్మి బలపరిచారు.అలాగే వైస్ ఛైర్పర్సన్ గా నీల రాజమ్మను పొన్న రవి



ప్రతిపాదించగా అంగడి రజిత బలపరిచారు.ఈ ఇద్దరిని ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం మెజార్టీ సభ్యులు ఎన్నుకున్నారు. అనంతరం వారిని చైర్మన్ , వైస్ ఛైర్పర్సన్ గా స్టేషన్ఘన్పూర్ ప్రిసైడింగ్ అధికారి,ఆర్డీవో ప్రమాణ స్వీకారం చేయించి, సంబంధిత ధ్రువపత్రాలను వారికి అందజేశారు.ఈ సందర్భంగా ఛైర్మెన్ వినయ్ కుమార్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ డాక్టర్ కడియం కావ్య సహకారంతో వార్డు అభివృద్ధికి పాటు పడుతానన్నారు.వార్డులలో ఎటువంటి సమస్యలు ఉన్నా ఆ వార్డు కౌన్సిలర్లు తనదృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ రాధాకృష్ణ,మున్సిపాలిటీ సిబ్బంది ఏదునూరి సత్యనారాయణ, చుక్క లింగయ్య,తదితరులు పాల్గొన్నారు.


# ములుగు మున్సిపల్ చైర్ పర్సన్ గా చింతనిప్పులు చంద్రకళ

### - వైస్ చైర్ పర్సన్ గా ఆసియా షాహీన్

### - ఎక్స్ అఫీషియో హోదాలో పాల్గొన్న మంత్రి సీతక్క

### - ప్రమాణ స్వీకారం చేసిన 20మంది కౌన్సిలర్లు

ములుగు, ఫిబ్రవరి 16, తెలంగాణ జ్యోతి : ములుగు మున్సిపల్ చైర్ పర్సన్ గా చింతనిప్పుల చంద్రకళ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఒకే నామినేషన్ ఉండటంతో ఎన్నిక లాంఛనం అయ్యింది. 20మంది కౌన్సిలర్లలో కాంగ్రెస్ పార్టీ 12స్థానాలు గెలుపొందగా బీఆర్ఎస్ 5, బీజేపీ ఒకటి, ఇండిపెండెంట్ గా ఇద్దరు గెలుపొందారు. మెజారిటీ స్థానాల్లో గెలిచిన కాంగ్రెస్ నాయకులు మూడు రోజుల క్యాంపు అనంతరం సోమవారం నేరుగా కలెక్టరేట్ లో జరిగిన ప్రమాణ స్వీకారానికి వచ్చారు. ప్రమాణస్వీకారం అనంతరం తమకు బరిలో నిలిచే అవకాశం కల్పించాలని అధికారులను బీఆర్ఎస్, బీజేపీ కౌన్సిలర్లు కోరగా అంగీకరించకపోవడంతో చైర్ పర్సన్ ఎన్నికను బహిష్కరించి వెళ్లిపోయారు. ఎక్స్ అఫీషియో హోదాలో పాల్గొన్న మంత్రి సీతక్క సమక్షంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎంపిక జరిగింది. ఎన్నికల అధికారి, ఆర్డీవో వెంకటేష్ కు ఒకే ఒక్క చైర్ పర్సన్ ఎన్నిక నామినేషన్ రావడంతో ఇద్దరు అభ్యర్థులు బలపరచగా మిగిలిన వారు చెయ్యెత్తి ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. దీంతో చైర్ పర్సన్ గా చింతనిప్పుల చంద్రకళ భిక్షపతి, వైస్ చైర్ పర్సన్ గా ఆసియా షాహీన్ లు నియామకమయ్యారు. వీరితో ప్రమాణ స్వీకారం అనంతరం



మంత్రి సీతక్క ఆశీర్వాదాలు తీసుకున్నారు. పార్టీలో సీనియారిటీకి ప్రయారిటీ ఇచ్చామని మంత్రి తెలిపారు. దివంగత నేత నల్లెల్ల కుమారస్వామి పార్టీ కోసం ఎంతో చేశారని, వారి కోడలు, 8వ వార్డు కౌన్సిలర్ నల్లెల్ల స్వాతి భరత్ కు మంచి భవిష్యత్ ఉందని మంత్రి తెలిపారు. ఎవరూ నారాజు కావొద్దని సూచించారు. కాగా, మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు గంగాధర్ పర్యవేక్షణలో ఎన్నిక ప్రక్రియ జరిగింది. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన చైర్మన్ చంద్రకళ, వైస్ చైర్మన్ ఆసియా షాహిన్ పట్టణ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని తెలిపారు.






# కోటగుళ్లలో ఘనంగా శివరాత్రి మహా జాగరణ

**నేత్రపర్వంగా శివ కళ్యాణ మహోత్సవం**

**స్వామి వారిని దర్శించుకున్న ప్రముఖులు**



గణపురం రూరల్, ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్ సూర్య: ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో శివరాత్రి మహా జాగరణ కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. ఈ సందర్భంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనా చారి, భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ పరకాల లలిత నర్సింగ్ హోమ్ నిర్వాహకులు డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ సుమతి దంపతులు, భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్,లు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక



పూజలు నిర్వహించారు. శివపార్వతుల కళ్యాణాన్ని ఆలయ ధర్మకర్త అట్లూరి వెంకటలక్ష్మి నరసింహారావు పావన రాజ్యలక్ష్మి దంపతులు నిర్వహించారు. జాగరణ సందర్భంగా రాత్రి 9 గంటల నుండి తెల్లవారుజామున మూడున్నర గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలను కోటగుళ్ల పరిరక్షణ కమిటీ నిర్వహించింది. మండలంలోని వివిధ పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థుల బృందాలు సాంస్కృతిక కార్యక్రమాల్లోఅద్భుత ప్రతిభ కనబరిచారు. భూపాలపల్లి భరతనాట్యం నాని బృందాల భరతనాట్యాలు, కూచిపూడి నృత్యాలు భక్తులను ఎంతో అలరించాయి.













# అధికారపార్టీకి వత్తస్సు పలుకుతున్న అధికారులు

వర్ధన్నపేట ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్ సూర్య : వర్ధన్నపేట మునిసిపలిటి ఎన్నికల్లో ఎన్నికల అధికారులతో పాటు పర్యావేక్షణ అధికారులు సైతం అధికార పార్టీకి వత్తస్సు పలుకుతు ప్రజాస్వామ్యన్ని కూని చేస్తున్నారని బీఆర్ఎస్ కౌన్సిలర్లు అగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం వర్ధన్నపేట మునిసిపలిటిలో చైర్మన్, వైస్ చైర్మన్ ఎంపిక అనంతరం బీఆర్ఎస్ కౌన్సిలర్లు విలేకరులతో మాట్లాడుతూ బీఆర్ఎస్ కౌన్సిలర్లు 10 గంటలకే మున్సిపలిటి కార్యాలయానికి వచ్చామని అధికారులతో మాట్లాడుతునే ఉన్నమాని కనీసం బీఫాం అందజేయాలని కోరలేదని ఎన్నిక అప్పుడు మాత్రం బిఫాం ఇవ్వలేదని భిఫాం ఇవ్వకపోవడంతో అనుమతించకుండ ఏకపక్షంగా వ్యవహరించారన్నారు. ప్రదానంగా వరంగల్ ఆర్డివో ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో సైతం 12వవార్డులో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలిచాడాని ఆ తరువాత అధికార పార్టీ ప్రజాప్రతినిధులు అమెతో ఫోన్లో మాట్లాడి గెలిచిన వ్యక్తిని ఓడిపోయారని ప్రకటించడంతో ఓట్ల లెక్కింపు చేసిన అధికారులు సైతం విస్తుపోయి ముక్కున వెలేసుకున్నారన్నారు. అధికారులు ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండ అధికార పార్టీ చెప్పు చెతుల్లో పని చేయడం సిగ్గుచేటు అన్నారు.



# కోటగుళ్ళు అభివృద్ధిలో పాలుపంచుకుంటాం

**శివరాత్రి వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉంది**

**భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**

**మహా శివరాత్రి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు**

గణపురం రూరల్ ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్ సూర్య: ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ అభివృద్ధిలో పాలుపంచుకుంటామని భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అన్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం రాత్రి ఆయన కోటగుళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆయనకు ఘన స్వాగతం పలికింది. మొదట శివ






కళ్యాణ మహోత్సవంలో ఎస్పీ పాల్గొన్నారు. అనంతరం గణపేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాగరణ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమ వేదికపైకి ఆయనను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందని ఈ వేడుకలకు ఇంతమంది జనం వస్తారని ఊహించలేదని అన్నారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. జిల్లా పోలీసుల పక్షాన ఆయన శుభాకాంక్షలు తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న బృందాలను అభినందించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆయనకు కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో గణపురం సిఐ కరుణాకర్ రావు ఎస్ఐ రేఖ అశోక్ రెండవ ఎస్ఐ గైకవాడ అమూల్య, గోరి కొత్తపల్లి ఎస్ఐ దివ్య తదితరులు పాల్గొన్నారు.





# హస్తం గూటికి తాజా, మాజీ బిఆర్ఎస్ పార్టీ సర్పంచులు

కన్నాయిగూడెం, ఫిబ్రవరి 16(మేజర్ న్యూస్ సూర్య ): అధికార కాంగ్రెస్ పార్టీలోకి వలసల జోరు కొనసాగుతున్నది. సోమవారం రోజున ములుగు జిల్లా కేంద్రంలో మంత్రి సీతక్క సమక్షంలో కన్నాయిగూడెం మండలం లోని ముప్పనపల్లి గ్రామం నుంచి బిఆర్ఎస్ పార్టీ నుంచి ఏకగ్రీవంగా గెలుపొందిన సర్పంచ్ తిప్పనపల్లి లక్ష్మయ్య తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.లక్ష్మిపురం గ్రామం నుంచి బిఆర్ఎస్ మాజీ సర్పంచ్ కొట్టె ఉమా మహేశ్వరీ సైతం కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. కొట్టె ఉమా మహేశ్వరీ బిఆర్ఎస్ పార్టీ తరపున లక్ష్మిపురం గ్రామం నుంచి 3సార్లు వరుసగా సర్పంచుగా గెలుపొందారు. తిప్పనపల్లి లక్ష్మయ్య, కొట్టె ఉమా మహేశ్వరీ  కాంగ్రెస్ పార్టీలోకి కలయిక వలన బిఆర్ఎస్ పార్టీకి పార్టీ కన్నాయిగూడెం మండలంలోని బిఆర్ఎస్ పార్టీకి గట్టి షాక్ తగిలినట్టే అని పలువురు చర్చించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యం. డి. అప్సర్ పాషా, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జాడి రాంబాబు మరియు తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపాలిటీ చైర్మన్ గా శ్రీలక్ష్మి రామానంద్

## - వైస్ చైర్మన్ గంధం నరేందర్
## - నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన చైర్మన్, వైస్ చెర్మన్





నర్సంపేట ఫిబ్రవరి 16,(మేజర్ న్యూస్) సూర్య : నర్సంపేట పురపాలక సంఘం ఎన్నికలో భాగంగా సోమవారం రోజు 30 వార్డ్ ల కాన్సిలర్స్ ప్రమాణ స్వీకరానికి గాను, నర్సంపేట మున్సిపాలిటీ కమిషన్ అధ్యక్షుతన, ప్రత్యేక అధికారి డిప్యూటీ ఎన్నికల అధికారిని ఆర్డీఓ ఉమారాణి 30 మంది కౌన్సిలర్లతో ప్రమాణ స్వీకారణ చేపించారు. అనంతరం చైర్మన్,వైస్ చైర్మన్ ఓటింగ్ పక్రియ ఎన్నుకొమ్మని తెలుపగ దీనిలో భాగంగా బిఆర్ఎస్ కౌన్సిలార్స్ బయటకు వెళ్లిపోవడం జరిగింది. ఓటింగ్ పక్రియ లో కాంగ్రెస్ కాన్సిలర్లు 21 మెజారిటీగా ఉండడంతో వారికీ తోడు బిజెపి 28 వార్డ్ కాన్సిలర్ 1, మరియు సిపిఎం పార్టీ 10 వ కౌన్సిలర్ శ్రీధర్ 1,స్వతంత్ర అభ్యర్థి 1, మరియు ఎఎల్ఏ ఓటు 1 తో కలిపి 25 ఓటింగ్ తో నర్సంపేట మున్సిపల్ ఛైర్పర్సన్ గా ప్రతిపాదకులు మాదాసి రవి 30 వార్డ్ కౌన్సిలర్, బలపరిచిన వారు బీరం భరత రెడ్డి నాలుగో వార్డ్ కౌన్సిలర్ నర్సంపేట మున్సిపాలిటీ చైర్మన్ గా పెండెం శ్రీలక్ష్మి రామానంద్ ని, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే వైస్ చైర్మెన్ గా గంధం నరేందర్ ని, ఏకగ్రీవంగా (కాంగ్రెస్ పార్టీ) ఎన్నుకున్నరు వారిని ప్రతిపాదించిన వారు బత్తిని రాజేందర్ 24 వ వార్డు కౌన్సిలర్, బలపరిచినవారు.పొన్నం నరసింహారెడ్డి, రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల ఆథరైజ్డ్ అధికారి నర్సంపేట ఆర్డీవో పి. ఉమా రాణి తెలియజేశారు. చేశారు. నర్సంపేట చైర్పర్సన్ పెండం శ్రీ లక్ష్మీ రామనంద్ మాట్లాడుతూ నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న కౌన్సిలర్ అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మున్సిపల్ చైర్మన్ జ్యోతి రమేష్‌కి హార్దిక శుభాకాంక్షలు తెలిపిన మండల నాయకులు



నెల్లికుదురు ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్(సూర్య) మెజారిటీ కౌన్సిలర్ల మద్దతుతో నూతనంగా ఎన్నుకోబడిన మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ జ్యోతి రమేష్‌ని సోమవారంమహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందచేసి శాలువాతో సన్మానించి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ విజయంతో జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీమరింత బలపడిందని నాయకులు పేర్కొన్నారు. ఎమ్మెల్యే మురళీ నాయక్ ,డిసిసి అధ్యక్షురాలు డా. ఉమా మురళి నాయక్ సమర్థనాయకత్వం,చాకచక్యమైనవ్యూహం తో ఈ విజయంసాధ్యమైందని అభిప్రాయపడ్డారు. మహబూబాబాద్ పట్టణ అభివృద్ధి,పారదర్శక పాలన, ప్రజాసేవలో నూతన అధ్యాయం ప్రారంభమైందని ఆశిస్తూ,చైర్మన్ జ్యోతిరమేష్ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకొని పట్టణాన్ని అభివృద్ధి పథంలోముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నెల్లికుదురు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకుతోటసతీష్ ,డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుమద్ది రాజేష్ , నల్లగుట్ట తండ సర్పంచ్ హేమావతి శ్రీనివాస్, జామ తండ సర్పంచ్ సోమన్న,మాజీ రాజా డైరెక్టర్ రావుల సతీష్,రత్తిరాంతండ ఉప సర్పంచ్ సంతోష్ పాల్గొన్నారు.

# వ్యవసాయ యూనివర్సిటీలో గోల్డ్ మెడల్



ఖానాపురం ఫిబ్రవరి 16, (మేజర్ న్యూస్) సూర్య : ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీలో గోల్డ్ మెడల్ సాధించిన ఖానాపురం గ్రామానికి చెందిన కట్ల సౌమ్యను సత్కరించిన ఖానాపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ దాసరి రమేష్ ఖానాపూర్ మండల కేంద్రానికి చెందిన కట్ల సుదర్శన్ రెడ్డి కృష్ణవేణి దంపతుల కుమార్తె కట్ల సౌమ్య ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో ఎమ్మెస్సీ (కీటక శాస్త్రం) లో అత్యంత ప్రతిభ కనబరిచి యూనివర్సిటీ స్నాతకోత్సవంలో గోల్డ్ మెడల్, పట్టా సాధించి స్వగ్రామానికి రాగా నేడు ఖానాపురం గ్రామ సర్పంచ్ దాసరి రమేష్ ఆధ్వర్యంలో వార్డు సభ్యులు , బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గోల్డ్ మెడల్ సాధించిన సౌమ్య ఇంటికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సౌమ్య ను శాలువతో సత్కరించారు. ముమ్ముందు కూడా విద్యారంగంలో ఉన్నత శిఖరాలకు వెళ్లి గ్రామం పేరు నిలబెట్టాలని అన్నారు. ఇదే రంగంలో పిఏచి.డి చేస్తున్నానని సౌమ్య తెలపగా ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గుండ్లపల్లి విజయ్,కామిశెట్టి లక్ష్మి- సుధీర్, బి ఆర్ ఎస్ గ్రామపార్టీ అధ్యక్షులు మచ్చిక అశోక్, నాయకులు కుంచారపు వెంకట్ రెడ్డి, డెంకల వెంకటేశ్వర్లు, రాగం సతీష్, భూషణబోయిన శ్రావణ్, మర్రి రామస్వామి, వడ్డే రాజశేఖర్, సామ మల్లారెడ్డి, కందుల సాంబయ్య, బుడిగె రాంబాబు, తూనం నాగరాజు, కాసోజు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# లారీ.. స్కూల్ వ్యాన్ ఢీ!

## - విద్యార్థులకు స్వల్ప గాయాలు
## - అంబేద్కర్ విగ్రహమే ప్రమాదాలకు కారణమా?



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 16(మేజర్ న్యూస్ సూర్య): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో సోమవారం పెను ప్రమాదం తప్పింది. ముల్కనూర్ అంబేద్కర్ ప్రధాన కూడలిలో లారీని ఓ ప్రైవేట్ పాఠశాల వ్యాన్ ఢీకొట్టడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. వ్యాన్‌లో ప్రయాణిస్తున్న పలువురు విద్యార్థులకు స్వల్ప గాయాలు కాగా, స్థానికులు వెంటనే స్పందించి వారిని చికిత్స కోసం తరలించారు. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను నియంత్రించారు. ప్రమాదానికి ప్రధాన కారణం కూడలి మధ్యలో ఉన్న అంబేద్కర్ విగ్రహమనే ఆరోపణలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి. విగ్రహం రహదారికి అడ్డుగా ఉండటంతో వాహనాలు మలుపు తిరిగే సమయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని వారు చెబుతున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే అధికారులు వెంటనే స్పందించి విగ్రహాన్ని అనువైన ప్రదేశానికి మార్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# బహుజన డప్పు కళాబృదానికి డప్పులు,బట్టల పంపిణి

## - శ్రీ వెంకటేశ్వర ట్రస్ట్ ఆధ్వర్యంలో అందచేత



నెల్లికుదురు ఫిబ్రవరి16 మేజర్ న్యూస్(సూర్య) బహుజనకళాబృందానికి వారికి ఉపయోగపడేలా డప్పులుఅందివ్వడం అభినందనీయమని సర్పంచ్ యాసం సంధ్యరమేష్ అన్నారు.సోమవారం మండలంలోని నైనాల గ్రామంలో శ్రీ వెంకటేశ్వర ట్రస్ట్ చైర్మన్ ఓర్సు సమ్మయ్య బహుజన డప్పు కళ బృందానికి 12 డప్పులు,అలాగేక్రీ.శే చిర్రలింగయ్య, క్రీ.శే.పెరుమాండ్ల నర్సయ్య జ్ఞాపకార్థం చిర్ర శ్రీనివాస్ మన బహుజన డప్పు కళా బృందానికి 12 జతల బట్టలుసర్పంచ్ చేతులమీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పెరుమాండ్ల ఉపేందర్ గౌడ్,బత్తిని అజయ్, వడ్డెర సంఘం గ్రామ అధ్యక్షులు నాగన్న, గిరిశెట్టి శ్రీనివాస్ తదితరులుపాల్గొన్నారు.మా కళ బృందనికి డప్పులు, బట్టలు అందజేసిన ఓర్సు సమ్మయ్య,చిర్ర శ్రీనివాస్ మా బృందం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కేజీబీవీ హాస్టల్లో విద్యార్థులకు హెల్త్ పరీక్షలు

## - డాక్టర్ కవిత



నర్సింహులపేట ఫిబ్రవరి 16 సూర్యా మేజర్ న్యూస్. కేజీబీవీ హాస్టల్లో విద్యార్థులకు హెల్త్ పరీక్షలు, డాక్టర్ కవిత. సోమవారం మండలంలోని కేజీబీవీ హాస్టల్లో విద్యార్థులకు హెల్త్ ఎడ్యుకేషన్ చేశారు. 57 మంది పిల్లలకు ఆరోగ్య పరీక్షలు చేశారు. అనంతరం వాటర్ ట్యాంకులు వంటగది పరిశీలించారు. పరిసరాల పరిశుభ్రత,వ్యక్తిగత పరిశుభ్రత గురించి విద్యార్థులకు వివరించారు. రక్తం తక్కువగా ఉన్న పిల్లలకు ఐరన్ టాబ్లెట్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సంజీవరావు,ఏమ్యాళెప్పి అన్వేష్ ,సూపర్వైజర్లు సుజాత, మంగమ్మ,ఏఎన్ఎంలు ప్రసన్నకుమారి,సునీత,ఆశ సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# సర్వే చేశారు,స్వాధీనం ఎప్పుడో...?

## - గతంలో గ్రామ సేవకులకు ఇచ్చిన భూమిలో వెలసిన ప్రభుత్వ భూమి అనే బోర్డు
## - నాటి నుండి నేటి వరకు ఇండ్లు కట్టుకోకుండా అడ్డుపడుతున్న, భూకబ్జా దారుడు

కొడకండ్ల,ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్ (సూర్య) కొడకండ్ల గ్రామపంచాయతీ పరిధిలో ప్రస్తుతం డబల్ బెడ్ రూమ్ కు ఎదురుగా ఉన్న, ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 100/160ఁ100/161లో సుమారు మూడుఎకరాల ప్రభుత్వ భూమి ఉంది.ఆభూమి మెయిన్ రోడ్డుకు ఉండడంతో భూకబ్జా దారులు మూడు ఎకరాల స్థలాన్ని ఆక్రమించుకొని అక్రమంగా ఇల్లు నిర్మించుకొని, ఈ ప్రభుత్వ భూమినాది,రెవెన్యూ అధికారులను తప్పుదోవ పట్టిస్తూ100/1ఁ100/1/1 తప్పుడు రెవెన్యూ రికార్డులను సృష్టించి, ఈ యొక్క భూమి నాది అని అంటున్నాడు కాబట్టి అట్టి ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు సర్వే చేసి బోర్డు వేయవలసిందిగా కాకుండా, 2002 సంవత్సరంలో అప్పటి ఎమ్మెల్యే అయినటువంటి డాక్టర్ సుధాకర్ రావు మరియు ఎమ్మార్వో మహేందర్ జి, రెవెన్యూ శాఖలో పని చేస్తున్న సుమారు20మంది, గ్రామ సేవకులకు మరియు ముగ్గురు నిరుపేదలకు ఒక్కొక్కరికి 100 గజాల చొప్పున ఇంటి నివేశన స్థల పట్టాలు ఇవ్వడం జరిగింది. ఆభూనీ ఎలాగైనా దక్కించుకోవాలనే,ఆభూమిపై కన్నేసి కబ్జా చేయడం జరిగింది, గత కొద్ది సంవత్సరాలుగా ఇల్లు కట్టుకొనివ్వకుండా అడ్డుపడి నకిలీ పేపర్లు, సృష్టించి, లబ్ధిదారులను భయభ్రాంతులకు గురి చేస్తూ,ఈ యొక్క భూమి కోర్టు పరిధిలో ఉంది అని చెప్పుకుంటూ అతను మాత్రం కోర్టు పరిధిలో ఉన్నది, అని చెప్పుతూ, దర్జాగా కబ్జా చేసి ఇల్లు నిర్మించుకున్నాడు, ప్రభుత్వం పట్టా ఇచ్చిన వ్యక్తులను భయభ్రాంతులకు గురిచేసి, నాది పట్టా అని చెప్పుకుంటు,గతంలో భూమిని అమ్ముకున్నాడు,అతడు అమ్ముకున్న డాక్యుమెంట్లతో సహా కూడా మా వద్ద ఉన్నాయని గ్రామ సేవకులు, లబ్ధిదారులు, వాపోతున్నారు ఇకనైనా రెవెన్యూ అధికారులు మాకు తగిన న్యాయం చేసి మాకు గతంలో ఇచ్చిన 100 గజాల భూమిని మాకు ఇప్పించవలసినదిగా, జిల్లా కలెక్టర్ ని వేడుకోంటున్నాము




# గుండం జాతరలో సేవా స్ఫూర్తి
# చాటిన ఫ్రెండ్స్ ఫరెవర్ ఫౌండేషన్





కొత్తగూడ ఫిబ్రవరి 16 (మేజర్ న్యూస్ (సూర్య) కొత్తగూడ మండలంలోని ప్రాచీన గుండం శివాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని జరుగుతున్న గుండం జాతర భక్తుల రద్దీతో కళకళలాడుతోంది. శివనామ స్మరణలతో మారుమోగుతున్న ఆలయ ప్రాంగ ణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ పవిత్ర సందర్భంగా ఫ్రెండ్స్ ఫరెవర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భరత్, అజ్మీర్‌ల నేతృత్వంలో సేవా కార్యక్రమంగా భక్తులకు పండ్ల పంపిణీ నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ప్రేమతో, వినయంతో పండ్లు అందజేస్తూ సేవాభావాన్ని చాటిచెప్పారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కొత్తగూడ ఎస్ ఐ రాజ్ కుమార్ కార్యక్రమాన్ని ప్రారంభించి స్వయంగా భక్తులకు పండ్లు పంపిణీ చేశారు. సమాజంలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా పరస్పర సహకారం, మానవత్వం మరింత బలపడుతాయని ఆయన పేర్కొన్నారు.భక్తులకు సేవ చేయడం అంటే భగవంతునికి సేవచేయడమే అనే సంకల్పంతో నిర్వహించినఈకార్యక్రమం అందరి ప్రశంసలు అందుకుంది. జాతర సందర్భంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా భక్తులకు ఉపశమనం కలిగించడమే కాకుండా, సమాజంలో సేవాస్ఫూర్తిని పెంపొందిస్తున్నాయి.జాతర వేడుకలు భక్తుల ఆధ్యాత్మిక ఉత్సాహంతో వైభవంగా కొనసాగుతున్నాయి.



## మహాశివరాత్రి ఆటల పోటీలకు బహుమతుల పంపిణి
### - గ్రామ సర్పంచ్ ఆబోతు శ్రీలత అశోక్






ఖానాపూరం ఫిబ్రవరి 16(,మేజర్ న్యూస్) సూర్య : మనుబోతులగడ్డ గ్రామంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నవజన యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యం లో వాలీబాల్, షటిల్, మరియు క్యారంబోర్డ్ ఆటలపోటీలు నిర్వహించడం జరిగినది.ఈ పోటీలో విజయం సాధించిన విజేతలకు గ్రామ సర్పంచ్ ఆబోతు శ్రీలత అశోక్ యాదవ్ ప్రథమ బహుమతిని బహుకరించడం జరిగినది.క్యారం బోర్డు విజేతలకు గ్రామ ఉపసర్పంచ్ గొడుగు రమయాకన్న ప్రథమ బహుమతి ప్రధానం చేయడం జరిగింది. షటిల్ గేమ్ విజేత లకు మాజీ సర్పంచ్ వల్లపు సోమయ్య బహుమతి ప్రధానం చేయడం జరిగినది.వాలీబాల్ మ్యాచ్ లో ద్వితీయ బహుమతి ని శివరాత్రి వెంకన్న గప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోదాస్ ఐలయ్య గోవిందు కుమారస్వామి రమేష్ బొంతు శీను ఓర్సు సంపత్ దున్నపోతుల సాయిలు ఎల్ల స్వామి వరికుప్పల వెంకన్న యూత్ అధ్యక్షులు దున్నపోతుల వంశీ, కార్యదర్శి శివరాత్రి వంశీ,ఉపాధ్యక్షులు ఆలకుంట గణేష్, మరియు యూత్ కమిటీ సభ్యులు, క్రీడాకారులు, గ్రామస్తులు, మహిళలు, గ్రామంలోని అన్ని నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## ఆత్మకూరు పంచకూట శివాలయంలో వైభవోపేతంగా శివపార్వతుల కళ్యాణం
### - భక్తిశ్రద్ధలతో పాల్గొన్న ఆత్మకూరు సర్పంచ్ దంపతులు పర్వతగిరి మహేశ్వరి-రాజు , భక్తజనం





ఆత్మకూరు,ఫిబ్రవరి 16,మేజర్ న్యూస్(సూర్య): హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండల కేంద్రం లోని వెయ్యి సంవత్సరాల క్రితం కాకతీయులచే నిర్మితమై పూజలు అందుకుంటూ సంవత్సరం క్రితం పునర్ నిర్మాణం పూర్తిచేసుకున్న పంచకూట శివలింగాల ఆలయంలో ఆదివారం పగలు రాత్రి భక్తుల జాగరణ వేళ అర్చకుల మంత్రోచ్చారణల మధ్య ఉత్సవ మూర్తి విగ్రహాలైన శివపార్వతుల కల్యాణం అంగరంగా వైభవంగా నిర్వహించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కళ్యాణ మహోత్సవానికి ఆత్మకూరు సర్పంచ్ దంపతులు పర్వతగిరి మహేశ్వరి- రాజు. పార్వతీ పరమేశ్వర స్వామి కళ్యాణంలో పాల్గొని ఆది దంపతుల ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించామన్నారు. ఈ కార్యక్రమంలో వంగాల బుచ్చిరెడ్డి, భాష బోయిన సాగర్ , పాపని రవీందర్, రేవూరి జయపాల్ రెడ్డి, నాగ బండి శివప్రసాద్, టింగిల్ కార్ సత్యనారాయణ, సిరిపురం సంపత్, వంగాల భగవాన్ రెడ్డి, పెద్దలు,గ్రామస్తులు భక్తులు అందరూ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

# మంచినీటి ఎద్దడి లేకుండా చర్యలు

- మిషన్ భగీరథ ట్యాంక్‌లు శుభ్రంగా ఉంచాలి
- పైప్ లైన్ లీకేజీలు లేకుండా చూసుకోవాలి
- ఎంపీడీవో గుండె బాబు





కమలాపూర్ ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్ సూర్య : వచ్చే వేసవికాలం లో ప్రజలకు మంచినీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో గుండె బాబు అన్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో అన్ని గ్రామాల సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులు,మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వేసవి కాలం దృష్ట్యా మండలంలోని అన్ని గ్రామాల పరిధిలో మంచి నీటి సరఫరా కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని,పైప్ లైన్ లీకేజీలు ఉంటే వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లోని మిషన్ భగీరథ ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని కోరారు. మంచినీటి సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు ఏర్పడిన వెంటనే మిషన్ భగీరథ కు సంబంధించిన ఏఈ లకు సమాచారం అందించి సమస్యను పరిష్కరించుకోవాలని సర్పంచ్,పంచాయతీ కార్యదర్శులకు మిషన్ భగీరథ డిప్యూటీ ఇంజనీర్లు బాలరాజు,అనిల్ సూచించారు. ఈ సమీక్ష లో కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్ పలు సమస్యలను లేవనెత్తారు. పాత బకాయిలు చెల్లించకపోవడంతో పాటు గ్రామ పంచాయతీలకు నిధులు రాకపోవడంతో సర్పంచులు ఇబ్బందులు పడుతున్నారని,గ్రామ సభలకు అన్ని శాఖల అధికారులు హాజరు అయ్యేలా చూడాలి అని మండల అభివృద్ధి అధికారిని కోరారు. మిషన్ భగీరథ పథకం కింద అన్ని ఇండ్లకు పైపులు వేయకపోవడంతో నూతన పాలక వర్గం పై భారం పడుతుందన్నారు. పాత పైప్ లైన్ మరమ్మత్తుల కే గ్రామ పంచాయతీ పై తీవ్ర భారం పడుతుందన్నారు. గ్రామాలకు కొత్త తాగునీటి పైపు లైన్లు ఇవ్వడం తో పాటు పాత బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. మిషన్ భగీరథ పథకం ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందిస్తామన్న ప్రభుత్వం నిర్వహణ విషయంలో చేతులు ఎత్తేసి అసంపూర్తిగా వదిలేసి ఇప్పుడు గ్రామ పంచాయతీ పై భారం పెంచిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు, మిషన్ భగీరథ అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలోను పేదలకు ఇంత అన్యాయమా ?

- ప్రజా ప్రభుత్వం లోను పేదలకు అందని ద్రాక్షలాగా మారిన డబుల్ బెడ్రూం ఇండ్లు
- 10 రోజులలో ఇండ్ల పంపిణీ చేయకపోతే మేమే పంచుతాం
- సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్




కమలాపూర్ ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్ సూర్య : కాంగ్రెస్ ప్రజా పాలనలో అయిన పేద ప్రజలకు డబుల్ బెడ్రూం ఇండ్ల కల నెరవేరుతుందని ఆశించిన కల కలగానే ఉంటుందేమోనని ప్రజలు ఆందోళనలో ఉన్నారని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో సీపీఐ మండల కార్యదర్శి నకీర్త ఓదెలు అధ్యక్షతన మండల కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన శ్రీనివాస్ ప్రజా ప్రభుత్వాన్ని నిలదీశారు. సీపీఐ మండల కమిటీ అధ్వర్యంలో డబుల్ బెడ్రూం ఇండ్లు ను పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ గతంలో ఆందోళన నిర్వహిస్తే అధికారులు వచ్చి మూడు నెలల్లో అర్హులైన పేదలకు ఇండ్లు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చి ఆరు నెలలు గడుస్తున్న నిమ్మకు నీరెత్తినట్లుగా అధికారులు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ప్రజా ప్రభుత్వం అని చెప్పుకోవడానికి మాత్రమే పరిమితం అవుతుంది అని అన్నారు. అధికారులకు పది రోజుల గడువు ఇస్తున్నామని ఆ లోగా ఇండ్ల పంపిణీ చేయకపోతే సీపీఐ అధ్వర్యంలో డబుల్ బెడ్రూం ఇండ్ల ను స్వాధీనం చేసుకుని పేదలకు తామే ఇండ్లు పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. వచ్చే ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికల్లో మండలంలో పోటీ చేస్తుందని పేద ప్రజల కోసం ఎప్పుడు ముందుండే సీపీఐ పార్టీ నీ గెలిపించాలని కోరారు. కార్పొరేషన్, మున్సిపల్ ఎన్నికల్లో సీపీఐ పార్టీ సత్తా చాటిందని గుర్తు చేశారు. బీజేపీ ప్రభుత్వం కార్మికుల పట్ల అవలంబిస్తున్న విధానాలను,నాలుగు లేబర్ కోడ్ బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీపీఐ మండల కార్యదర్శి నకీర్త ఓదెలు మాట్లాడుతూ మండలంలో ప్రజా సమస్యల పై సీపీఐ పార్టీ మాత్రమే గొంతెత్తి నిలదీస్తుందని అన్నారు. కమలాపూర్ నుండి పంగిడిపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డును వెంటనే నిర్మించాలన్నారు. రోడ్డు సరిగా లేక అనేక రోడ్డు ప్రమాదాలు జరిగాయని పేర్కొన్నారు. కమలాపూర్ పెద్ద చెరువు సుందరీకరణ కు కోటి 60 లక్షల రూపాయలు కి కేటాయిస్తే ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదని ఆ డబ్బులు ఏం చేశారో కూడా తెలియడం లేదన్నారు. పెద్ద చెరువు సుందరీకరణ కు కేటాయించిన నిధుల పై విచారణ జరిపి పనులు ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కు రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ ధర్ముల రాంమూర్తి,సీపీఐ మండల సహాయ కార్యదర్శి గోలి మహేందర్,కిన్నెర సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివపార్వతుల కళ్యాణం



జనగామ టౌన్ సూర్య ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్: జనగామ జిల్లా కేంద్రంలోని గుండ్లగడ్డ కాలనీలో ఉన్న శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో మహాశివరాత్రి మహోత్సవాల సందర్భంగా సోమవారం రోజున శివపార్వతుల కళ్యాణం



ఘనంగా నిర్వహించబడింది. ఈ దివ్య కళ్యాణ మహోత్సవంలో రామీని శ్రీనివాస్-అనురాధ దంపతులు, సౌమ్య-శ్రవణ్ దంపతులు కళ్యాణానికి కూర్చున్నారు. వేద మంత్రోచ్చారణల మధ్య అయ్యగారు సాంబమూర్తి శర్మ గారు శాస్త్రోక్తంగా కళ్యాణాన్ని నిర్వహించారు. కళ్యాణం అనంతరం మంగళహారతులు సమర్పించి, శివపార్వతుల పల్లకి సేవ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులకు ఆశీర్వచనం అందజేశారు. స్వామివారికి సమర్పించిన పూలు, పళ్ళు దైవజ్ఞంగా చూపించి ప్రసాదంగా భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, చారి, సాయి, విగ్నేష్, స్రవంతి, శ్రీవల్లి, రాణి, హైమ తదితర భక్తులు పాల్గొని స్వామివారి దివ్య ఆశీర్వాదాలు పొందారు.

## పోలీస్ స్టేషన్‌కి కేటాయించిన స్థల పరిశీలన

- అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) అనిల్ కుమార్



దంతాలపల్లి,ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి పోలీస్ స్టేషన్ నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) అనిల్ కుమార్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశానుసారం మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 352/95 లో పోలీస్ స్టేషన్ నిర్మాణం కోసం కేటాయించిన 2 ఎకరాల భూమిని పరిశీలించినట్లు తెలిపారు.వారి వెంట తహసిల్దార్ సునీల్ కుమార్ రెడ్డి,రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు, సర్వేయర్ నిత్యశ్రీ ఉన్నారు.

## మృతుని కుటుంబానికి 25 కేజీల బియ్యం అందించిన బిజెపి గ్రామనాయకులు




నెల్లికుదురుఫిబ్రవరి 16 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని రావిరాల గ్రామానికి చెందిన పెండం రాజు ఇటీవల మృతి చెందడంతోసోమవారం వారి కుటుంబానికిబిజెపి గ్రామ నాయకులు9వ వార్డు సభ్యులురాస అనూష యాకిరెడ్డి,ఒకటవ వార్డు సభ్యులుతాళ్లపల్లి సాగర్ గౌడ్ పెండం రాజు కుటుంబానికితమ వంతు సహాయంగా25 కేజీల బియ్యాన్ని అందించారు.వారి వెంటకార్యకర్తలు యాసం రవి,శ్రీకాంత్,ఆరే సురేష్ తదితరులు ఉన్నారు.

# మహాధర్నాను విజయవంతం చేయండి

## - రేవా జిల్లా అధ్యక్షులు సంకా బద్రి నారాయణ

కేసముద్రం,ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్ (సూర్య): హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద ఫిబ్రవరి 18వ తేదీన నిర్వహించనున్న మహా ధర్నాను జయప్రదం చేయాలని రేవా మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సంకా బద్రి నారాయణ పిలుపునిచ్చారు. సోమవారం విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనం మహబూబాబాద్ లో రేవాజిల్లా అధ్యక్షులు సంకా బద్రి నారాయణ అధ్యక్షతన సోమవారం సమావేశం నిర్వహించా రు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి సంకా బద్రి నారాయణ,గౌరవ అధ్యక్షులు సోమ గోవర్ధన్ మాట్లాడుతూ.. ఫిబ్రవరి 18 నాడు ధర్నా చౌక్, ఇందిరా పార్కు వద్ద జరిగే మహా ధర్నా విజయ వంతం చేయాలని కోరారు.ఈ ధర్నాకు రిటైర్డ్ ఉద్యోగులు, ఉపాధ్యా యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయుటకు సహకరిం చాలని కోరారు.ఇప్పటికీ 66 మంది విశ్రాంత ఉద్యోగులు మరణించడం బాధాకరం అని, అదేవిధంగా సోమవారం మరణించిన వెంకటేశ్వర నాయక్ జూనియర్ లెక్చరర్ కు శ్రద్ధాంజలి ఘటిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం సంకా బద్రి నారాయణ, సోమ గోవర్ధన్ మాట్లాడుతూ.. 2024 మార్చి నుండి రిటైర్డ్ అయిన ఉద్యోగులకు ఉపాధ్యాయులకు చెల్లించవలసిన బకాయిలు ఇప్పటివరకు



చెల్లించకపోవడం వలన ఆర్థిక ఇబ్బందులతో, మానసిక వేదనతో వైద్య ఖర్చులు అందక వెంకటేశ్వర నాయక్ మృతి చెందినట్లు తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగులకు ఉపాధ్యా యులకు రిటైర్డ్ అయిన వారికి వెంటనే బకాయిలు చెల్లిస్తామని హామీ ఇచ్చినారని అయినా ఇప్పటివరకు తమకు రావలసిన బకాయిలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వలేదనీ ఆవేదన వ్యక్తం చేశారు.అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్టుగా మేం దాచుకున్న మా డబ్బులను ఇతర కార్యక్రమాలకు వినియోగించడం రిటైర్డ్ ఉద్యోగులను, ఉపాధ్యా యులను వంచించడమే అవుతుందని,అనారోగ్య కారణాలతో,ఆర్థిక ఇబ్బందులతో కుటుం బాన్ని సాకడం చాలా కష్టతరంగా మారిందని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమకు రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.ఈ రాతి గుండె ప్రభుత్వం తమ సమస్యను పట్టి పట్టనట్లు వ్యవహరిస్తుందనీ, ఇక మీదట విశ్రాంత ఉద్యోగులు ఎవరు కూడా మరణించ కుండ చూడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో గుదే చంద్రమౌళి, రావుల నిరంజన్ రెడ్డి, సుంకరి వెంకటేశ్వర్లు, కోల దర్గయ్య, మైసయ్య, గరికపాటి వెంకటేశ్వర్లు, బైరి జనార్ధన్, ప్రవీణ్ కుమార్ పి.విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

- బ్రహ్మసూత్ర లింగ శివాలయంలో భక్తిశ్రద్ధలతో ఘనమైన పూజలు
- మేడపల్లి గ్రామ ప్రజలు
- అత్యంత పవిత్రమైన శివాలయం

నర్సంపేట ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్ సూర్య : నర్సంపేట : నల్లబెల్లి మండలం మేడపల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా శివశక్తి పీఠం చారిటబుల్ ఫౌండేషన్ ట్రస్టు వ్యవస్థాపకులు శివ సాంబరాజు గురూజీ యాదవ పాదచార్య ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ శివ సాంబరాజు గురూజీ మాట్లాడుతూ వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం మేడపల్లి గ్రామంలో స్వయంభుగా వెలసిన బ్రహ్మ సూత్ర గల శివలింగం .9తేదీ రోజున ప్రతిష్టపన చేయడం జరిగినది ఈ ప్రతిష్ట పన గురు పరంపరల ద్వారా తొమ్మిది నెలల తొమ్మిది రోజుల తొమ్మిది గంటల సమయంలో బ్రహ్మసూత్ర లింగాన్ని ప్రతిష్టాపన చేయడం జరిగినది, ఇదే స్థలంలో పూర్వం ఒక శివలింగం దొరకడం దైవ మాయ దానిని 14 సంవత్సరాలు అభిషేకం చేసిన తర్వాత స్వామివారు సాక్షాత్తు దర్శనం ఇచ్చి దొరికినటువంటి లింగాన్ని ప్రతిష్ట చేయాలని చెప్పడం జరిగింది శివ సామ్రాట్ గురూజీ యాదవ పాదాచార్య శివలింగ మఠం గా నామకరణం చేయడం జరిగిందని తెలిపారు. ఇక్కడ వెలిసినటువంటి లింగరూపిడిని, బ్రహ్మసూత్ర లింగం అని అంటారు కింద బ్రహ్మ మధ్యలో విష్ణువు యోని స్వరూపము తర్వాత శివుడు కలిగి ఉన్న లింగాన్ని బ్రహ్మసూత్ర లింగంగా దర్శనం ఇస్తాడు. శివరాత్రి రోజున స్వామివారిని 16 రకాల సుగంధ్ర ద్రవ్యాలతో గంగ స్థానం చేయించడం జరుగుతుందని తిరిగి గుడికి తీసుకొచ్చిన తర్వాత శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరుగుతుందని పేర్కొన్నారు.ఈ శివాలయంలో పూజలు చేస్తే కోరిన కోరికలు తీర్చి కొంగు బంగారం చేసే దేవుడని గ్రామ ప్రజలు కొనియాడారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు శివ సాంబరాజు గురూజీ యాదవ పాదచార్య . హర్రెం సాంబయ్య మాజీ సర్పంచ్ ,అధ్యక్షులు పెరుమండ్ల బాబు గౌడ్ , ఉపాధ్యక్షులు తాడబోయిన స్వామి నాథ్, ప్రధాన కార్యదర్శి గాదం రాజు యాదవ్.



కోశాధికారి పిల్లి సూరయ్య, అన్నదాత నీరెడ్డి శ్రీ రుచిత అవినాష్ అన్విత ముదిరాజ్, జెట్టి రజిత రవి పూజ ముదిరాజ్. వంగ అరుణ ఆగయ్య, వీరభద్ర స్వామి, భవాని లక్ష్మీనరసింహస్వామి యాదవ్.గాదం స్వప్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు



# కన్నుల పండుగగా శివ పార్వతుల కళ్యాణం

## - బాల మల్లేశ్వర స్వామి ఆలయంలో మహా అన్నదానం






దంతాలపల్లి,ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్ (సూర్య): శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని ఆదివారం రాత్రి మండలంలోని శివాలయాల్లో శివ నామస్మరణతో మార్మోగి నాయి.దంతాలపల్లి, రేపోని,కుమ్మరికుంట్ల, పెద్దముప్పారం,దాట్ల గ్రామాల్లోని దేవాలయాల్లో శివపార్వతులకళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. ఉదయం వేకువజాము నుండే భక్తులు వందలాది మంది దేవాలయాల్లో క్యూ కట్టి దేవాలయాల్లో ఉదయంనుండి పంచామృతాలచే అభిషేకం, రుద్రాభిషేకాలు నిర్వహించారు. అదే విధంగా కుమ్మరికుంట్ల గ్రామంలో ఘనంగా ప్రారంభించిన పురాతన బాల మల్లేశ్వర శివాలయంలో భక్తులు పెద్ద ఎత్తున హాజరై శివరాత్రి వేడుకల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు.ఆలయాల కమిటీల ఆధ్వర్యంలో మహాన్నదానం కార్యక్రమాన్ని చేపట్టారు.రేపోని గ్రామంలో చర్లపల్లి వెంకటరమణ ఆధ్వర్యంలో శివభక్తులు శివమాల దారులు 45 రోజుల పాటు కఠోర దీక్షను చేసి శ్రీ భవాని శంకర్ స్వామి దేవస్థానంలో శివపార్వతుల కల్యాణం ఘనంగా నిర్వహించారు. దాట్ల గ్రామంలోని బేడ బుడగ జంగాల కాలనీలో ఉన్న శివాలయంలో చేపట్టిన మహా అన్నదాన కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కొమ్మినేని మంజుల - రవీందర్ లు ప్రారంభించారు.

# శివపార్వతుల కళ్యాణం కమనీయం



దంతాలపల్లి,ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్ (సూర్య):మండలంలోని పెద్ద ముప్పారం గ్రామంలో శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయంలో అంగరంగ వైభవంగా మహాశివరాత్రి మహోత్సవ సందర్భంగా లోక కళ్యాణార్థం శివపార్వతుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కందిమల్ల భరత్ బాబు పట్టు వస్త్రాలు సమర్పించారు.గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని



కళ్యాణం తిలకించి ,భక్తులు స్వామి వారి ఆశీస్సులు పొందారు.గ్రామ ప్రజలు,గ్రామ పెద్దలు గ్రామ భక్తులు పాల్గొని శివపార్వతుల కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు .దేవాలయం అర్చకులు పోలంపల్లి రమణ శర్మ,పవన్ శర్మ పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు కంచుకోటలో వికసించిన కమలం

## - వరంగల్ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి
## - డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి





నర్సంపేట ఫిబ్రవరి 16, (మేజర్ న్యూస్) సూర్య : నర్సంపేట మున్సిపాలిటీలో 28వ వార్డు నుండి మొదటిసారిగా బిజెపి జెండా ఎగరవేసిన జూలూరు రోజా రాణి బిజెపి ఎక్కడుంది ఎక్కడుంది అనే వాళ్లకి సరైన సమాధానం తో నర్సంపేట గడ్డ పైన మొదటిసారిగా కమలం వికసించింది. నర్సంపేట కమ్యూనిస్టు కంచుకోట ఆ గడ్డ పై మొట్టమొదటిసారిగా భారతీయ జనతా పార్టీ కాషా జెండా ఎగర వేసిందని డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు ఏదైనా ఒకటి సంఖ్య తోటే ప్రారంభ అవుతుందని అన్నారు ఈరోజు నిర్వహించిన విలేకరుల సమావేశంలో అవినీతి లేని పాలన అందించడమే బిజెపి లక్ష్యమని అన్నారు బిజెపి ఆ ప్రజల కోసం ప్రజల వెంబడే ఉండే పార్టీ అని ప్రజలకు ఏమైనా అన్యాయం జరిగితే పోరాడేది ఒక బిజెపి అని అన్నారు. అనంతరం 28వ వార్డు నుంచి గెలుపొందిన జూలూరు రోజా రాణి ని మరియు వారి తనయుడు జూలూరు మనిష్ గౌడ్ ని శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు 28వ వార్డులో ఉన్న సమస్యలన్నిటిని పరిష్కరించే దిశగా కృషి చేయాలని వార్డు ప్రజల మధ్యనే ఉండాలని వార్డు ప్రజల శ్రేయస్సు కోసమే పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్,సీనియర్ నాయకులు కట్ల రామచందర్ రెడ్డి,గడ్డం ఆంజనేయులు, పొదిల రామచందర్, ఆబోతు రాజు యాదవ్,గంగిడి మహేందర్ రెడ్డి, పంజాల శ్రీరామ్, మండల అధ్యక్షులు తనువుల అంబేద్కర్,నాయిని అశోక్, మహిళా నాయకురాలు సూత్రపు సరిత సామల రేణుక, తాళ్లూరి వసంత, పట్టణ బిజెపి నాయకులు ఠాకూర్ విజయ్ సింగ్, కాసుల నాగేంద్రబాబు,వల్లాజీ నరేందర్, ముత్యాల శీను, అచ్చ దయాకర్, బానోత్ రాజేందర్,బానోతు రమేష్, ఎర్రా రాజు, కుంకీస విగ్నేష్ గౌడ్, చిలువేరు అన్వేష్,కుసుమ భవాని శంకర్, సామల ప్రవీణ్ కుమార్, ఠాకూర్ శివంజన్ సింగ్, మైసి శోబన్, జూలూరి రాజేష్, పల్లకొండ శ్రీనివాస్, సందీప్ మరియు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# పంగిడి మల్లన్న పెద్ద పట్నం



తరిగొప్పుల, ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్ సూర్య: కోరిన భక్తుల కొంగు బంగారం అయ్యే పంగిడి మల్లన్న పెద్ద పట్నం కార్యక్రమం భక్తుల కోలాహం మధ్య అత్యంత వైభవంగా జరిగింది. గురువారం రోజున తరిగొప్పుల మండలంలోని అబ్దుల్ నాగారం గ్రామ శివారులో వెలిసిన పంగిడి మల్లన్న వద్ద భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా మహాశివరాత్రి ని పురస్కరించుకుని వేకువ జామున స్వామి వారి పెద్ద పట్నం కార్యక్రమాన్ని బెల్లం పరమేశ్వర్, బెల్లం నరసయ్య ఒగ్గు కళాబృందం కలిసి సుమారు మూడు గంటలకు పైగా పంచవర్ణాలతో పెద్దపట్నాన్ని వేశారు. రాత్రంతా శివనామస్మరణలతో జాగారం చేసిన భక్తులు పెద్దపట్నాన్ని తొక్కేందుకు ఉత్సాహం కనబరిచారు. ముందుగా ఆలయ పూజారులు, యాదవ సంఘం సభ్యులు ఉత్సవ విగ్రహాలను తీసుకొని పట్నం దాటారు. అనంతరం భక్తులను అనుమతించడంతో శివసత్తులు కేకలతో పట్నం పైకి ఒక్కసారిగా దూసుకెళ్లి ఆటపాటలతో ఆనందం పొందారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా యాదవ సంఘం అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మామిడాల మల్లేష్ వారి కుటుంబ సభ్యులు మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కావటి సుధాకర్ ఉపసర్పంచ్ నీల సంపత్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మేకల రాజు, కాసాని గాలయ్య, బుట్టి శ్రీశైలం, బుట్టి గట్టయ్య, కుంభం రమేష్, పెండ్లి సంపత్, కటము నరేష్,అపరాప రమేష్,గాలి బిక్షపతి, నరాల కుమార్ గాలి పోశయ్య, అపరాప కనకయ్య, రాజు, మానుక కనకరాజు నరేంగెల చంద్రం, కాటం మల్లేష్, సారయ్య నరాల గట్టయ్య, యాదవ సంఘం సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యమ నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు

## - పార్టీ ఆదేశిస్తే రంగయ్యపల్లి ఎంపిటిసి బరిలో పోటీ!
## - బిఆర్ఎస్ నాయకుడు మిట్టపల్లి రాకేష్



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 16 (మేజర్ న్యూస్ సూర్య): తెలంగాణ ఉద్యమంలో ఎన్నో అవరోధాలను దాటుకుని, ప్రాణాలను కూడా లెక్కచేయకుండా పోరాడి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమ నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు కు 72వ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని బిఆర్ఎస్ నాయకుడు మిట్టపల్లి రాకేష్ పేర్కొన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీమదేవరపల్లి మండలం ముల్కనూర్‌లో ఆయన సోమవారం మాట్లాడారు. పార్టీ నిర్వహిస్తున్న అన్ని కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, పార్టీ నిర్ణయాన్ని గౌరవిస్తూ ముందుకు సాగుతున్నానని తెలిపారు. పార్టీ ఆదేశిస్తే రంగయ్యపల్లి--రాంనగర్ ఎంపిటిసి స్థానం నుంచి బరిలోకి దిగేందుకు సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. మండల స్థాయి పార్టీ నాయకత్వం తనకు సహకరించి, గ్రామాభివృద్ధి దిశగా కలిసి పని చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంటామని మిట్టపల్లి రాకేష్ పేర్కొన్నారు.

# వైభవంగా శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం



శాయంపేట, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్ సూర్య': మండల కేంద్రంలోని శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయ సముదాయంలోని శ్రీ రాజ రాజేశ్వరి స్వామి దేవాలయంలో మహాశివరాత్రి సందర్భంగా ఆదివారం రాత్రి శివపార్వతుల కల్యాణ మహోత్సవాన్ని అర్చకులు ఆరుట్ల కృష్ణమాచారి వేద మంత్రాల మధ్య వైభవంగా నిర్వహించినారు. దేవాలయ చైర్మన్ సామల బిక్షపతి రాజమణి దంపతులు పట్టు వస్త్రాలు తలంబ్రాలను మంగళ వాయిద్యాల మధ్య తీసుకువచ్చి స్వామివారి కళ్యాణానికి అందజేసారు. కళ్యాణం అనంతరం శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో ప్రతిష్టించి గ్రామంలోని పురవీధుల గుండా భజనలతో నృత్యాలు చేస్తూ ఊరేగించారు. గ్రామ ప్రజలు స్వామివారికి కొబ్బరికాయలు కొట్టి మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన సిద్దులగుట్ట బ్రహ్మోత్సవాలు



బచ్చన్నపేట, ఫిబ్రవరి16 మేజర్ న్యూస్( సూర్య,) : బచ్చన్నపేట మండలంలోని కొడవటూరులో గ్రామంలో నాలుగు రోజుల పాటు జరిగిన శ్రీ స్వయంభు సిద్దేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. ఉత్సవాల సందర్భంగా ఆలయ ప్రధాన పూజారి ఓం నమః శివాయ ఆధ్వర్యంలో ప్రతిరోజు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. వేడుకల్లో భాగంగా సోమవారం తెల్లవారుజామున అగ్నిగుండాల కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు . ఉదయం నుంచే భక్తులు పోటెత్తారు. స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటున్నారు. పూజలు చేసిన అనంతరం మొదటగా వేద పండితులు అగ్నిగుండం దాటారు. అగ్నిగుండం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా నర్మెట్ట సీఐ అబ్బయ్య, ఎస్సై ఎస్కే హమీద్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలవకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఈవో వంశీ తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.